తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 21 ఆగష్టు 2026 పేజీలు : 8
Follow :



## చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి కరస్పాండెంట్ ఆగస్టు 20 (జనంసాక్షి)**

చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు రావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హల్ లో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో ట్రేడ్ పోచంపల్లి క్యూ ఆర్ కోడ్ పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోచంపల్లి చేనేత వస్త్రాలకు దేశ, విదేశాల్లో మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలను పెంచేందుకు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా అసలైన చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, మార్కెట్లో నకిలీ వస్త్రాలను అరికట్టేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సంబంధిత చేనేత వస్త్రం తయారీ విధానం, దాని ప్రత్యేకతలు, వస్త్రాన్ని తయారు చేయడానికి పట్టిన సమయం, అలాగే ఆ వస్త్రాన్ని నేసిన చేనేత కార్మికుడికి సంబంధించిన వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోచంపల్లి చేనేత కళాకారుల నైపుణ్యం, సంప్రదాయ డిజైన్లు, ప్రత్యేకమైన నేసే విధానానికి ప్రపంచవ్యాప్తంగా మిగతా 13లో



# పాలకవీడు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సాగు, తాగు, రహదారులు, విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతుల బలోపేతం
- రూ.1.43 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- ఇళ్ల కేటాయింపులో పారదర్శకత
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హుజూర్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని పాలకవీడు మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాగు, తాగునీటితో పాటు రహదారులు, విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.పాలకవీడు మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పాలకవీడు ప్రజలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని, అందుకే మండలానికి అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రూ.600 కోట్లతో చేపట్టిన జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే సుమారు 10 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుతో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.

**ఇళ్ల కేటాయింపులో పారదర్శకత**

హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రెండు విడతల్లో 5 వేల ఇళ్లు మంజూరయ్యాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రతి బూత్‌కు 15 ఇళ్ల చొప్పున కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇళ్లు అవసరం లేని ప్రాంతాల్లోని కోటాను అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లిస్తామని స్పష్టం చేశారు. ఎనిమిది నెలల్లో రోడ్డు పూర్తి గుడుగుంట్లపాలెం?సింగారం?ఎల్లాపురం స్టేజీ వరకు 8 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.18 కోట్లతో చేపట్టే పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిగతా 13లో



## పాలకవీడు ప్రజలపై ప్రత్యేక అభిమానం ఉంది

### జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే సుమారు 10 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. రాష్ట్ర నీటిపారుదల & పౌర సరఫరాల శాఖ: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పాలకవీడు ఆగస్టు 20( జనంసాక్షి):** మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.సాగు,తాగునీటితో పాటు రహదారులు, విద్య,వైద్య రంగాల్లో మిగతా 13లో

## విద్య, వైద్య రంగాలకు పెద్దపీట..!

### రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

### సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం..

### రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన...

### రూ.1.43 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి)** ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని




### శ్రావణ శుక్రవారం వేళ మార్కెట్లలో విపరీతంగా పెరిగిన

# పూలు, పండ్ల ధరలు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు20 (జనం సాక్షి):** శ్రావణ మాసంలో ఎంతో విశిష్టమైన శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణంలో పూలు, పండ్ల, మార్కెట్ లో తీవ్ర రద్దీతో కళకళలాడుతున్నాయి. లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, నోములు, వరలక్ష్మీ వ్రతాల నిర్వహణ కోసం మహిళలు, భక్తులు మార్కెట్ లకు పోటెత్తారు.

**కొండెక్కిన పూల ధరలు:**

శ్రావణ పూజల్లో ప్రధానంగా వాడే పూలకు ఒక్కసారిగా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. మిగతా 13లో



## ఫొటోల కోసమే పారిశుద్ధ్యం.. చేతల్లో శూన్యం!

- ప్రైవేటు ఇంజన్.. పంచాయతీ ట్రక్కు.. సిబ్బంది ఫొటోల డ్రామా బట్టబయలు
- నెలలుగా షెడ్డుకే పరిమితమైన పంచాయతీ ట్రాక్టర్.. మురుగు కంపులో మర్కోడు
- ముందు ఫొటోలు దిగి వెళ్తుండగా అడ్డుకుని నిలదీసిన స్థానికులు




**ఆళ్లపల్లి,ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల పరిధిలోని మర్కోడు మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. క్షేత్రస్థాయిలో చెత్త తరలింపు పనులను గాలికొదిలేసి, కేవలం అధికారులకు నివేదికలు పంపేందుకే ఫొటోల డ్రామాలు ఆడుతున్నారని గ్రామస్తులు, మిగతా 2లో

# గ్రోమోర్ మందులతో దెబ్బతిన్న వరి పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి

## జనంసాక్షి కథనానికి స్పందన.. పంట నష్టంపై అధికారుల పరిశీలన



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)**

గ్రోమోర్ కేంద్రం సిబ్బంది సూచించిన కలుపు నివారణ మందులు పిచికారీ చేయడంతో వరి పంట దెబ్బతిన్న ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి జి. అనూష గురువారం పరిశీలించారు. అబ్బుగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతులు ఉగ్గం శ్రీను, బొక్క కోటేశ్వరరావు సుమారు 8 ఎకరాల వరి పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. కలుపు నివారణ కోసం స్థానిక గ్రోమోర్ కేంద్రాన్ని ఆశ్రయించగా, సిబ్బంది సూచించిన రెండు రకాల మందులను సుమారు రూ.8 వేలతో కొనుగోలు చేసి పంటపై పిచికారీ చేశారు. అయితే మందులు పిచికారీ చేసిన అనంతరం కలుపు మొక్కలు చనిపోకపోగా, వరి మొక్కలు ఎర్రగా మారి మాడిపోవడంతో పంట తీవ్రంగా దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. నాలుగు రోజుల తర్వాత పరిస్థితిని గ్రోమోర్ సిబ్బందికి వివరించగా మరో మందు వినియోగించాలని సూచించారని, దానిని ఉపయోగించినప్పటికీ పంటలో ఎలాంటి మార్పు కనిపించలేదని రైతులు వాపోయారు. మందుల బిల్లులు, ఖాళీ డబ్బాలను చూపించినా తమ సమస్యను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**జనంసాక్షి కథనానికి స్పందన**

రైతుల కష్టాలపై జనంసాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన వ్యవసాయ అధికారి జి. అనూష వెంటనే దెబ్బతిన్న వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. పంట నష్టానికి గల కారణాలను పరిశీలించి, రైతులకు తగిన సూచనలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం కలిగించేలా బాధ్యతారహితంగా వ్యవహరించినట్లు తేలితే సదరు గ్రోమోర్ కేంద్రంపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అధికారుల స్పందనతో తమ సమస్యపై చర్యలు ప్రారంభమయ్యాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫొటోల కోసమే పారిశుద్ధ్యం చేతల్లో శూన్యం!

స్థానిక వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**షెడ్డుకే పరిమితమైన పంచాయతీ ఇంజన్:**

గ్రామంలో పారిశుద్ధ్య పనులకు వినియోగించే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇంజన్ కొన్ని నెలల క్రితం ప్రమాదానికి గురైంది. అప్పటి నుంచి అది మరమ్మతులకు నోచుకోక షెడ్డులోనే మూలనపడింది. ఫలితంగా నెలల తరబడి గ్రామంలో చెత్త తరలింపు నిలిచిపోయి ఎక్కడికక్కడే కుప్పలు పేరుకుపోయాయి. డ్రైనేజీలు పూడికతో నిండి మురుగు రోడ్లపై పారుతుండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సిబ్బంది ఫొటోల తంతు.. నిలదీసిన స్థానికులు:**

పంచాయతీ ట్రక్కుకు స్థానిక ప్రజాప్రతినిధి సొంత ట్రాక్టర్ ఇంజన్‌ను తగిలించి తీసుకొచ్చిన పంచాయతీ సిబ్బంది, ఒక షాపు ముందు చెత్త ఎత్తినట్లుగా తమకు కావాల్సిన ఫొటోలు తీసుకుని వెంటనే వెళ్లిపోయేందుకు యత్నించారు. ఇది గమనించిన పక్క షాపుల యజమానులు, స్థానిక కాలనీవాసులు ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. ఊరంతా చెత్తతో మురిగిపోతుంటే, కేవలం ఒక్క షాపు వద్ద ఫొటోలు దిగి వెళ్లిపోవడం ఏమిటని సిబ్బందిని గట్టిగా నిలదీశారు. దీంతో గ్రామస్తులకు, సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కేవలం నివేదికల కోసం ఫొటో ప్రదర్శనలు చేయడం ఆపి, తక్షణమే పంచాయతీ ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయించి నిలిచిపోయిన చెత్తను తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. డ్రైనేజీలను శుభ్రం చేసి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి ఎంపీడీవో సంకీర్త్

పినపాక, ఆగస్టు 20(జనం సాక్షి):

పినపాక మండలనీ , భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో సంకీర్త్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం భూపాలపట్నం గ్రామంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిని, లబ్ధిదారులకు అందుతున్న మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యమన్నారు. లబ్ధిదారులు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ విభాగం ఏఈ నసీరుద్దీన్, గ్రామ సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ శిరీష, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం!!

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు20 (జనం సాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (స్వయంప్రతిపత్తి), పాల్వంచలో విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం "ఉద్యోగ సాధికారత కోసం సాఫ్ట్ స్కిల్స్"పది రోజుల శిక్షణ కార్యక్రమంను కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ నియాజ్ పర్వీన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు ప్రథమ్ స్కిల్లింగ్ సెంటర్ వారు నిర్వహిస్తున్నారు. శిక్షకులుగా నర్సింహారావు వ్యవహరిస్తున్నారు. మొత్తం 30 గంటల పాటు జరిగే ఈ శిక్షణలో విద్యార్థులకు కమ్యూనికేషన్, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు తదితర అంశాలపై శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను ఉద్యోగాలకు సన్నద్ధం చేసి 100 శాతం ఉద్యోగ నియామక లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డి రమేష్ డాక్టర్ కొండలరావు డాక్టర్ టి అరుణకుమారి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ స్వరూప రాణి డాక్టర్ ఎన్ శ్రీదేవి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి): ఎల్ నినో ప్రభావంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలకు అధిక ప్రాధాన్య ఇవ్వాలని మండల పిఆర్ఏఈ కుమారస్వామి చెప్పారు. సూర్య నాయక్ తండాలో గురువారం రైతులతో మాట– పంట మార్పిడికి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి సాగు చేయడం వలన వచ్చే ఇబ్బందులు, ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఆరతడి పంటలనే సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లూనావత్ కృష్ణ నాయక్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షం వస్తే చిత్తడే.. కాలనీవాసులకు తప్పని అవస్థలు..

## సాగర్ కెనాల్ సమీప దారిపై నిలిచిపోతున్న వర్షపు నీరు..





**ఖమ్మం రూరల్, ఆగస్టు 20:(జనం సాక్షి )**

వర్షం కురిస్తే చాలు.. వందల మంది నివసించే కాలనీకి వెళ్లే దారి మొత్తం బురదమయంగా మారుతోంది రోడ్డు ఏదో.. బురద ఏదో తెలియని పరిస్థితి. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం సాగర్ కెనాల్ సమీపంలోని కాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోవడంతో రాకపోకలు కష్టంగా మారాయి.

**విద్యార్థులు,వాహనదారులకు తప్పని ఇక్కట్లు..**

రహదారిపై భారీగా నీరు నిలవడంతో పాటు మట్టి, బురద పేరుకుపోయి నడిచేందుకు కూడా వీలు లేకుండా పోతోంది. దీంతో విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు కూడా బురద ఉండడంతో అదుపుతప్పి క్రింద పడడంతో గాయాల పాలవుతున్నారు. అదేవిధంగా పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు బురదలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శాశ్వత పరిష్కారం చూపి సమస్య పరిష్కారించాలి..**

కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి ప్రతి వర్షాకాలంలో ఇలాగే ఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రహదారికి సరైన మట్టి తొలగింపు సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి బురదగా మారుతోందని తెలిపారు. ఆ దారివైపు మున్సిపాలిటీ సంబంధించిన డంపింగ్ యార్డ్ ఉండడంతో వాహానాలు వెళ్లడం ద్వారా మరింత గా దారి బురద మాయంగా మారుతుందని అన్నారు. స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దారిని అభివృద్ధి చేయడంతో పాటు వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

## ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సభ్యులపై రాజకీయ పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అప్రజాస్వామికం: ఇ.ఎల్.వి. భాస్కర్



చౌటుప్పల్ ఆగస్టు 20(జనంసాక్షి)

సామాజిక బాధ్యతతో ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సభ్యులపై రాజకీయ పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు. అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను కలుపుకొని కేవలం ప్రజల సంక్షేమం, సేవే లక్ష్యంగా ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, పేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న సభ్యులపై రాజకీయ కారణాలతో చర్యలు తీసుకోవడం అత్యంత విచారకరమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో, సేవ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం సంబంధిత వ్యక్తుల సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి సొంతం కాదని, ఏ పార్టీకి వ్యతిరేకం కూడా కాదని తెలిపారు. ప్రజా సేవే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ వేధింపులు, పార్టీ నిర్ణయాలు లేదా ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా సమాజ శ్రేయస్సు కోసం ఫౌండేషన్ బాటలో నడిచే సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఇ.ఎల్.వి. భాస్కర్ స్పష్టం చేశారు."యువతను అణచివేయాలని చూస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. యువతలో సేవా స్ఫూర్తిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు. రానున్న రోజుల్లో యువతే ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా తమ సేవా ప్రయాణాన్ని మరింత విస్తృతంగా, నిరంతరాయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఇ.ఎల్.వి. భాస్కర్ తెలిపారు.





## పాఠశాలకు బీరువా అందజేసిన 1999-2000 పదో తరగతి బ్యాచ్

### రూ.15 వేల విలువైన బీరువా బహూకరణ.. పూర్వ విద్యార్థుల సేవాభావానికి అభినందనలు

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి)**

చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో 1999?2000 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సేవాభావాన్ని చాటుకున్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.15 వేల విలువైన బీరువాను బహూకరించారు. మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయుల సమక్షంలో పూర్వ విద్యార్థులు బీరువాను పాఠశాల అవసరాల కోసం అందజేశారు. ముందుగా ఎంఈఓ ఆనంద్ కుమార్, హెచ్ఎం ఏ. వెంకటేశ్వరరావులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పాఠశాలకు బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ, హెచ్ఎం మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థుల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బుజ్జి కృష్ణ, బాలకృష్ణ, మధుసూదన్ రావు, పుల్లారావు, సైదులు, పంచదార వెంకటేశ్వర్లు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సదనం, పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్





**మణుగూరు,ఆగస్టు 20 (జనంసాక్షి):**

అమ్మ నాన్నలకు దూరంగా ఉంటూ చదువుకునే పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అన్నారు. గురువారం మణుగూరు మండలం లో పి హెచ్ సి,బాలల సదనం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల సదనం లో విద్యార్థులతో మాట్లాడి వారి యోగా క్షేమాలు, వసతి, భోజనం, తాగునీటి సౌకర్యం పరిశుభ్రత గురించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. బాలల సదనంలో అవసరమైన ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎలక్ట్రికల్ మరమ్మతులు చేపట్టాలని, డైనింగ్ టేబుల్స్ కుర్చీలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తహసీల్దార్ అద్దంకి నరేష్ లను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకుని, వారి అభిరుచులకు అనుగుణంగా ఇష్టమైన ఆహారాన్ని సాయంత్రం అందించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు ఔషధాల లభ్యత రికార్డుల పర్యవేక్షణ సీజనల్ వ్యాధులపై తీసుకుంటే చర్యలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అలాగే పిహెచ్ సి పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , తహసీల్దార్ అద్దంకి నరేష్ , వార్డెన్ సిబ్బంది విద్యార్థులు, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల నూతన విద్యాధికారికి ఘన సన్మానం

**చిలుకూరు,ఆగస్టు 20 (జనంసాక్షి):**

నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్జీ శివకుమారిని మండల విద్యా వనరుల కేంద్రంలో చిలుకూరు మండల ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు డిజిటల్ యుగం కావున ప్రతి పాఠశాల అపార్ ఐడీలు, విద్యార్థుల ప్రోగ్రెసివ్ మార్పులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి జిల్లాలో చిలుకూరు మండలం ముందంజలో ఉండాలని సూచించారు. తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి జిల్లాలో మండలానికి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు గవిని ఆంజనేయులు, రాజశేఖర్, వీరభద్రం, తిరపయ్య, విజయ, డానియేల్ పాల్గొన్నారు.



## పేరూరు శివాలయంలో పూజలు

**హ లియా జనం సాక్షి ఆగస్టు 20**

అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శ్రీ స్వయంభూ స్వామేశ్వర స్వామి దేవాలయం నందు. నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి స్వామివారి దర్శించుకొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బి ఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకు వెంకటేశ్వర్లు హాలియా పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి సీనియర్ నాయకులు కర్ణ నర్సిరెడ్డి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత




**రామన్నపేట, ఆగస్టు 20 (జనంసాక్షి):**

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సూచించారు. గురువారం తన ఛాంబర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలోని కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసులను రాజీ పద్ధతిలో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ మరియు ఆర్థిక వివాదాలు, మోటార్ వాహన ప్రమాద పరిహారం కేసులు తదితర కేసులను ఇరుపక్షాల సమ్మతితో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, వివాదాలకు స్నేహపూర్వకంగా త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కావున రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలోని కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలు తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు



**సూర్యాపేట(జనంసాక్షి):**

సూర్యాపేట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనల మేరకు అంగిరేకుల నాగార్జున ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్లను రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని అన్నారు. రాబోయే పండుగల దృష్ట్యా పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రధానంగా నీటి సరఫరా కోసం మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ఈద ప్రవీణ్, తాహెర్ బీన్ పాషా, భూక్యా జ్యోతి లింగనాయక్, ధారావత్ విజయ చక్రునాయక్, బత్తుల ఝాన్సీ రమేష్,పోతురాజు ఇందుశ్రీ అనిల్, చిరివెళ్ళ లక్ష్మీకాంతమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం



**భద్రాచలం ఆగస్టు 20 (జనంసాక్షి)**
భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని శ్రీరామ సేవా మండపంలో నిర్వహించిన ఈ కల్యాణ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణంలో అత్యంత కీలకమైన జీలకర్ర–బెల్లం, మాంగల్యధారణ కార్యక్రమాలు భక్తుల హర్షధ్వానాల మధ్య జరిగాయి. కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ బి.జ్యోతి




**ఖమ్మం రూరల్, ఆగస్టు 20 (జనంసాక్షి ):**
గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవికుమార్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బి.జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. అనంతరం సర్పంచులు గ్రామాల సమస్యలను, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహబూబాబాద్ జిల్లా నుంచి సరిహద్దు మండలమైన ఖమ్మం రూరల్‌కు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని మళ్లించే అవకాశాలను పరిశీలించాలని సర్పంచులు కోరారు. అలాగే రైతు బీమా పథకం అమలుపై స్పష్టత ఇవ్వాలని, నూతన పథకం అమల్లోకి వచ్చే వరకు రైతు కుటుంబాలకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బి.జ్యోతి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, పంట పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాడి పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలకు గ్రామ సర్పంచులను తప్పనిసరిగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచుల పరిధిలోని వివిధ శాఖల సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ గ్రామాల్లో ఆయా శాఖలను బలోపేతం చేయాలని సూచించారు. ఆర్థిక సంఘం నిధులను నిబంధనల మేరకు వినియోగిస్తూ పంచాయతీల బలోపేతానికి గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

### రూ.200 టికెట్ ధర చెల్లించి పూజలో పాల్గొనవచ్చు

**భద్రాచలం ఆగస్టు 20 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా నేడు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు తెలిపారు. శ్రీరామ సేవ మండపంలో నిత్యకల్యాణం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్రతంలో పాల్గొనే భక్తులు దేవస్థానం కార్యాలయంలో రూ.200 చెల్లించి పూజా టికెట్లు పొందవచ్చని తెలిపారు. పూజా సామగ్రిని దేవస్థానం తరపున అందజేస్తామని వెల్లడించారు.



## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..

**భద్రాచలం (జనంసాక్షి)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) భద్రాచలంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ విద్యార్హతతో పాటు పీహెచ్‌డీ, నీట్, స్లాట్, సెట్‌తో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. కామర్స్ ఒకటి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్‌లో ఒక పోస్టు భర్తీ చేయనున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో శనివారం సాయంత్రం 4 గంటల్లోపు దరఖాస్తులు సమర్పించి సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.



## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

### సామాజిక కార్యకర్త పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్

**భద్రాచల ఆగస్టు 20 (జనంసాక్షి)**
భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ భూములు, ఫుట్ పాత్ లు, డ్రైనేజీలు, చెరువుల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్ లో గురువారం ఆయన ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు నడిచేందుకు ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. డ్రైనేజీలను సైతం ఆక్రమించి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, శాంతినగర్ లో సుమారు రెండు ఎకరాల చెరువు భూమిని పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణలపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు కేటాయించాలని అన్నారు. అలాగే మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజ్, గోండ్వానా సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు సోంది వీరయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను కాపాడాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు విఫలమైతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సామాజిక ఉద్యమకారుడు అలవాల రాజా హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

## గోదావరి బ్రిడ్జిపై ఘోర ప్రమాదం..

### ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు.. ఒకరి మృతి..



**భద్రాచలం ఆగస్టు 20 (జనంసాక్షి)**
గోదావరి బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన హరీష్, సాయికిరణ్‌తో కలిసి కారులో భద్రాచలం వస్తున్నారు. ఈ క్రమంలో గోదావరి బ్రిడ్జిపైకి చేరుకున్న సమయంలో కారు అదుపుతప్పి, భద్రాచలం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ సూపర్ డీలక్స్ బస్సును ఢీకొట్టింది. ప్రమాదంలో కారులో ఉన్న హరీష్ అక్కడి కక్కడే మృతి చెందగా, సాయికిరణ్ గాయపడ్డాడు. సమాచారం అందుకున్న భద్రాచలం ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. హరీష్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సంఘం శరణం గచ్ఛామి"తో సామాజిక చైతన్యానికి నాంది

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం ఆగస్టు 20 (జనంసాక్షి)**
సామాజిక అసమానతలు, వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కళారూపాలు కీలక పాత్ర పోషిస్తాయని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య నాటకోత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేశారు. తొలిరోజు ప్రదర్శించిన "సంఘం శరణం గచ్ఛామి" అంబేద్కర్ నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం, విద్యకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం, సమానత్వ సాధనకు కృషిని కళాకారులు హృద్యంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల జీవితాలు, పోరాటాలు, ఆశయాలను నాటకాల రూపంలో నేటితరానికి అందించడం అభినందనీయమన్నారు. సినీ దర్శకుడు తాండ్ర రమణ మాట్లాడుతూ స్టేజి నాటికలు ప్రజలపై బలమైన ప్రభావం చూపుతాయని, కళాకారులు సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. నాటకోత్సవాల్లో భాగంగా శుక్రవారం జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవితాలు, సామాజిక పోరాటాలను ప్రతిబింబించే "సత్యశోధన" నాటికను ప్రదర్శించనున్నారు. ఈ కార్య క్రమానికి ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహ కులు కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యు దయ అకాడమీ నాయకులు, ప్రజాప్రతి ధులు, విద్యాశాఖ అధికారులు, వివిధ సం ఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజా సేవని ఓర్వలేక పార్టీ పదవుల తొలగింపు

## బండమీద కిరణ్ పుట్టపాక ఉపసర్పంచ్

❍ వార్డు మెంబర్ గెలవని వ్యక్తులు మాపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటు గుండె మల్లేష్ యాదవ్ బిజెపి నాయకులు..
❍ సంస్థాన్ బిజెపిలో కుట్రలు ఇంకెన్నాళ్లు, యువకులకు స్థానం లేదా! ఎలిజాల శ్రీను గుజ్జ ఉపసర్పంచ్..
❍ పార్టీలో ప్రజాప్రతినిధులు ఉంటే ఓర్వలేని నియంతృత్వం సంస్థాన్ బిజెపి మండల శాఖది..

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 20. ( జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండలంలోని గ్రామాలలో చేస్తున్న ప్రజాసేవని ఓర్వలేక మాపై (బండమిది కిరణ్, ఎలిజాల శ్రీను, గుండె మల్లేష్) లపై బిజెపి మండల అధ్యక్షుడు సుర్విరాజు మాపై కుట్రపూరితంగా కక్షపూరితంగా నియంతృత్వంతో మాపై క్రమశిక్షణ పేరుతో మాతో మాట్లాడకుండా నోటీసులు ఇవ్వకుండా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నీచమైన నిర్ణయం తీసుకున్న సుర్విరాజు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, పార్టీ నాయకుడికి ఉండాల్సింది సేవాగుణం అలాంటి వ్యక్తిత్వం తోనే గ్రామాలలో ప్రజాసేవ చేస్తున్న మమ్మల్ని క్రమశిక్షణ పేరుతో చర్యలు తీసుకొని మా పదవులను తొలగించడం సుర్వి రాజు దోనూరు వీరారెడ్డి నియంతృత్వ నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటు,గ్రామాలలో వైద్యపరమైన, విద్యాపరంగా, ఉపాధి రంగంలో సేవలు అందించడం మేము చేసిన తప్పు!దశాబ్దాలుగా నిజాయితీగా పార్టీ కోసం పని చేస్తున్న మాపై క్రమశిక్షణ పేరుతో మాపై అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాము, గత పార్లమెంట్ ఎన్నికలలో ఇదే అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి బిసి బిడ్డను ఓడగొట్టిన సుర్విరాజుని మళ్లీ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించి పార్టీని బస్టు పట్టించిన ధోనూరు వీరారెడ్డిని సుర్విరాజుని తక్షణమే బిజెపి పార్టీ పదవుల నుండి సస్పెండ్ చేసి బిజెపి పార్టీని కాపాడాలని జిల్లా



అధిష్టానాన్ని కోరుతున్నాము. దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సూరపల్లి శివాజీని పార్టీ కార్యక్రమాలకు దూరం చేయడం వీరి నియంతృత్వానికి నిదర్శనం, ఇలా ఎందరో సీనియర్ నాయకులని అణచివేతకు గురి చేసి వీళ్లకు నచ్చిన నాయకులని, వీళ్లు చెప్పినట్టు వినే వాళ్ళని తయారు చేసుకోవడంతో నారాయణపురంలో అధ్వాన పరిస్థితికి దిగజారింది, పార్టీ సిద్ధాంతానికి విరుద్ధంగా వీళ్ళ నియంతృత్వంలో కనుమరుగైన నాయకులు కార్యకర్తలు ఎంతోమంది,వార్డు మెంబర్ గెలవని దోనూరు వీరారెడ్డి ఎంపీటీసీ ఎన్నికలలో నాలుగు పార్టీలతో పొత్తు పెట్టుకుని నాలుగు స్థానంలో ఉన్న వ్యక్తి ఈరోజు పై పార్టీ క్రమశిక్షణ చర్యలు అంటూ పేపర్ ప్రకటన ఇవ్వడం దిగజారుడుతనానికి నిదర్శనం.జిల్లా నాయకత్వం పరిశీలించి సుర్వి రాజుని దోనూరు వీరారెడ్డిని వెంటనే పదవి బాధ్యతల నుండి తొలగించాలని కోరుతున్నాము.





# మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం

## ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు రూ.17.72 కోట్లు నిధులు మంజూరు

❍మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు.. ❍రోడ్లపై పండ్ల విక్రయాలతో ఇబ్బందులకు ఊరట..
❍ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన యూనియన్ నాయకులు
❍మీడియా సమావేశంలో ఏ ఎం సి చైర్మెన్ హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్

**ఖమ్మం, ఆగస్టు 21, (జనంసాక్షి) :** ఖానాపురం ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.17.72 కోట్ల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పండ్ల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఖానాపురం హవేలీలోని మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అశ్రీఫ్ మాట్లాడుతూ.. మంత్రి ప్రత్యేక చొరవతో నిలిచిపోయిన మార్కెట్ యార్డు పనులు తిరిగి ఊపందుకున్నాయని తెలిపారు. అనంతరం ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జానిమియా, కార్యదర్శి ఏటుకూరి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు గరగ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుత నిధులతో మార్కెట్ యార్డులో మొత్తం 31 అభివృద్ధి పనులు చేపట్టనున్నారని, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ట్రేడర్స్ షాపులు, కవర్ షెడ్లు, ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జి, రైతుల విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు తదితర మౌలిక వసతులు కల్పించనున్నారని వివరించారు.మార్కెట్ యార్డు ప్రాంగణంలో సీసీ ఫ్లోరింగ్, అంతర్గత రహదారుల అభివృద్ధి, కాంపౌండ్ వాల్, టవర్ లైట్లు, విద్యుదీకరణ తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మార్కెట్ పూర్తయితే రోడ్లపై పండ్ల విక్రయాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు వ్యాపారులు, రైతులు, వినియోగదారులకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధితో పండ్ల వ్యాపార కార్యకలాపాలు మరింత క్రమబద్ధంగా సాగుతాయని అన్నారు.వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయన తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అశ్రీఫ్ చేసిన కృషికి అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, సహాయ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, కోశాధికారి ఉస్మాన్, గౌరవ సలహాదారులు అన్నపు మల్లికార్జున్, ఖాసీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా ప్రారంభమైన సి ఆర్ టి ఓరియంటేషన్..

**ఖమ్మం రూరల్, ఆగస్టు 20 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ మండలం లోని ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ అటానమస్లో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సి ఆర్ టి ఓరియంటేషన్ కంపెనీ-స్పెసిఫిక్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. సందర్భంగాప్రిన్సిపల్ డా. బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ ఎంతో కీలకమని తెలిపారు. ప్రముఖ ఐటి కంపెనీల నియామక విధానాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారి ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఈ సందర్భంగా మైయాక్స్ స్కిల్స్ ల్యాబ్ ప్రతినిధి మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంపస్ నియామకాలలో విద్యార్థులు మెరుగైన అవకాశాలను సాధించేందుకు సీఆర్టీ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.




సాధారణ విద్యతో పాటు సామర్థ్య పరీక్షలు, తార్కిక ఆలోచనా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై నిరంతరం సాధన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైయాక్స్ స్కిల్స్ ల్యాబ్ సంస్థ ప్రతినిధులు ఆర్ శ్రీధర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, వి సురేష్ మరియు కళాశాల విభాగాధిపతులు, బోధనా సిబ్బంది, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుపై బాధితురాలి అసంతృప్తి.. రివ్యూ పిటిషన్‌కు సిద్ధం?

**హైదరాబాద్, ఆగస్టు 20 (జనంసాక్షి):** పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు సంబంధించిన కేసులో పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన క్రైమ్ నం.589/2026ను హైకోర్టు కొట్టివేయడంపై బాధితురాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. తన వాదనలు, తనకు సంబంధించిన అంశాలను హైకోర్టు బెంచ్ పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోలేదని, తీర్పుతో తనకు న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. 2022లో మీడియా రంగంలో పనిచేస్తున్న సమయంలో రేగా కాంతారావుతో పరిచయం ఏర్పడిందని, అనంతరం వివాహం చేసుకుంటాననే హామీతో సంబంధం కొనసాగించారని, తనను మోసం చేసి లైంగికంగా దోపిడీ చేశారని బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. అలాగే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పేరుతో రూ.4 లక్షలు తీసుకున్నారని, తన ప్రైవేట్ ఫొటోలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి బెదిరించారని ఆరోపణలు చేసింది.ఈ ఫిర్యాదు ఆధారంగా 26-07-2026న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఃఔా సెక్షన్లు 69, 351(2) కింద కేసు నమోదైంది. కేసు దర్యాప్తు ప్రారంభ దశలోనే ఉందని, మరికొంతమంది సాక్షులను విచారించాల్సి ఉందని, వాట్సాప్ చాట్స్, కాల్ డేటా, మొబైల్ ఫోన్, ఈూఒ నివేదికలు, బ్యాంకు లావాదేవీల వివరాలు సేకరించాల్సి ఉందని పోలీసులు హైకోర్టుకు తెలిపారు. అయితే రేగా కాంతారావు తరఫున, ఆరోపణలు వాస్తవం కాదని, సంబంధం దీర్ఘకాలంగా కొనసాగిందని, ఫిర్యాదు ఆలస్యంగా చేశారని, తనపై దురుద్దేశంతో కేసు పెట్టారని వాదించారు.

ఇరుపక్షాల వాదనలు, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను పరిశీలించిన హైకోర్టు.. సంబంధం 2022 నుంచి కొనసాగిందని, అది పరస్పర అంగీకారంతో కొనసాగిన సంబంధంగా కనిపిస్తోందని పేర్కొంది. సంబంధం ప్రారంభమైన సమయంలోనే నిందితుడికి మోసం లేదా దురుద్దేశం ఉందని నిరూపించే ఆధారాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది.కేవలం పరస్పర అంగీకారంతో కొనసాగిన సంబంధం తరువాత విఫలమవడం లేదా ఇద్దరి మధ్య విభేదాలు రావడం మాత్రమే ఃఔా సెక్షన్ 69 కింద నేరంగా పరిగణించలేమని కోర్టు పేర్కొంది. అలాగే సంబంధం పరస్పర అంగీకారంతో కొనసాగిన నేపథ్యంలో ఃఔా సెక్షన్ 351(2) కింద క్రిమినల్ బెదిరింపు ఆరోపణ కూడా నిలబడదని తేల్చింది.దీంతో రేగా కాంతారావు దాఖలు చేసిన క్రిమినల్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని క్రైమ్ నం.589/2026కు సంబంధించిన తదుపరి క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను 19-08-2026న క్వాష్ చేసింది.అయితే ఈ తీర్పుపై బాధితురాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్టు బెంచ్ తన వాదనలను పూర్తిగా వినలేదని, తనకు న్యాయం జరగలేదని ఆమె ఆరోపిస్తున్నట్లు సమాచారం. దర్యాప్తు పూర్తికాకముందే కేసు కొట్టివేయడంపై కూడా ఆమె అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో తీర్పును మరోసారి పరిశీలించాలంటూ హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసే అవకాశాలను బాధితురాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే రివ్యూ పిటిషన్ ఇప్పటికే దాఖలైందా, లేదా దాఖలు చేయనున్నారా అనే విషయంపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.కేసు కొట్టివేతతో ఒకవైపు న్యాయపరమైన వివాదానికి తాత్కాలికంగా ముగింపు పలికినప్పటికీ.. మరోవైపు బాధితురాలు తదుపరి న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారనే సమాచారం ఈ వ్యవహారంలో మరో మలుపుగా మారింది.

# ప్రతి నీటి బొట్టు ను సంరక్షించు కోవాలి

**ఫారం ఫండ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ప్రారంభించిన డి ఆర్ డి ఏ పిడి కొండపల్లి శ్రీరామ్**




**కామేపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):** రైతులు,ప్రజలు ప్రతి నీటి బొట్టును వృధా చేయకుండా సంరక్షించు కోవాలని డి ఆర్ డి ఏ పిడి కొండపల్లి శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రుక్కి తండా.పొన్నెకల్. గోవింద్రాల గ్రామపంచాయతీలో రైతుల పంట పొలాల్లో ఫారం పండ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో ఫారం పండ్ లను నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాలు పెంపొందుతా యని వెల్లడించారు. గ్రామాల్లో ప్రజలు తమ తమ ఇండ్ల వద్ద ఇంకుడు గుంటలు నిర్మించు కోవాలని సూచించారు. తద్వారా వర్షాలు సమృద్ధిగా పడతాయని తెలిపారు.దీంతో నీటి కొరత కొంత మేరకు తీరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గుగులోత్ రమాదేవి,బానోత్ కమల.గుగులోత్ భూమిక. ఎంపీడీవో సోమ్లాల్, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి,ఏపీఓ,శ్రీ రాణి ఈసి,దామాల వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్.ప్రవీణ్. వసంత.టీఏలు భాహుసింగ్ సుప్రియ,మెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులలకు నిధులు కేటాయించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్
- సీపీఎం పాదయాత్రను జయప్రదం చేయాలి



**రామన్నపేట, ఆగస్టు 20 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి నుంచి హైదరాబాద్ ఇందిరాపార్క్ వరకు నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను సీపీఎం నాయకులతో కలిసి ఆవిష్కరించి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి దశాబ్దం పూర్తవుతున్నప్పటికీ జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, లక్షలాది మంది చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో గత్యంతరం లేక మూసీ నది కలుషిత నీటిని పంటలకు వినియోగిస్తూ భూములు, పంటలు కలుషితం కావడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు ప్రజల గోడు పట్టించుకోకుండా తమ చేతగానితనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. జిల్లాకు సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలకమైన బస్వాపూర్, గంధమల్ల, చర్లగూడెం తదితర ప్రాజెక్టులకు అవసరమైన నిధులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రామన్నపేట ప్రాంతానికి ఎంతో కీలకమైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువల పనులు ఏళ్లు గడుస్తున్నా నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా రామన్నపేట మండలానికి మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంతో పురాతనమైన ఆసిఫ్‌నగర్ కాలువను పునరుద్ధరించాలని, అర్ధాంతరంగా నిలిచిపోయిన కాలువల పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, మండల కమిటి సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, తొలుపునూరి శ్రీనివాస్, అవనగంటి నగేష్, నీల అయిలయ్య, పల్లె సత్యం, దండిగ నర్సింహా, బావండ్లపల్లి సత్యం, శానగొండ వెంకటేశ్వర్లు, వల్లమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రూపా రెడ్డి హత్యకు నిరసనగా ట్రస్మా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**హాలియా ఆగస్టు 20 జనంసాక్షి**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్న ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా అనుముల మండల ప్రైవేట్ పాఠశాలలు (ట్రస్మా)ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆమె మృతికి సంతాపం తెలిపారు. శుక్రవారం ప్రైవేట్ పాఠశాల బంద్ కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల మండల అధ్యక్షుడు తడకమల్ల శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ లు నిమ్మల లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుకడాల ఆంజనేయులు ఉపాధ్యాయులు గోపి నాయర్ ఎడవల్లి రాంబాబు, సతీష్ ,ప్రభూ విజయ్ శ్రీధర్ రెడ్డి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంకు ముఫ్తీ ఫారూఖ్ సాహబ్ మదనీ రాక



**ఖమ్మం ఆగస్టు 21 ( జనంసాక్షి)** హాఫిజ్ మహమ్మద్ అహ్మద్ సహాబ్ రహేమతుల్లా అలై గత 50 ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి మత గురువుగా విశేష సేవలు అందించి ఇటీవల పరమ పదినీచారు. ఈ వార్త తెలుసుకున్న ముఫ్తీ ఫారూఖ్ సాహబ్ మదనీ ప్రొసెసర్ హదీస్ దారుల్ ఉలూమ్ ఫలాహే దారైన్ (తర్కేసర్ గుజరాత్) ఈనెల 21 వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రానికి రానున్నారని హాఫీజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహమ్మద్ జావాద్ అహ్మద్,కుటుంబ సభ్యులను పరార్శించి సానుభూతిని వ్యక్త పర్చను న్నారని తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల హలీమా ఖాతూన్ మస్జిద్ లో జుమ్మా నమాజు కు ముందు మధ్యాహ్నం ఆయన ప్రసంగం ఉంటుందని, అనంతరం సాయంత్రం ఖమ్మం కాల్వ ఒడ్డు లో గల మదర్సా దారుల్ ఉలూమ్ లో మగరిబ్ నమాజు అనంతరం జరిగే హాఫిజ్ మహమ్మద్ అహ్మద్ సహాబ్ రహేమతుల్లా అలై సంస్మరణ సభ లో ఆయన సేవలను కొనియాడుతూ.. ప్రసంగించనున్నారు. ఈ ఆధ్యాత్మిక సమావేశాన్ని , మత పెద్దలు, ముఫ్తిలుధార్మిక పండితులు హాజరై విజయ వంతం చేయాలని కోరారు..

## జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించేలా దృష్టి సారించాలి : పోలీస్ కమిషనర్



**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 20 (జనంసాక్షి)** సెప్టెంబర్ 12 న జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెం డింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసు కోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల సమ్మతితో స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీస్ అధికారులు తమ పరిధిలోని కేసులను సమీక్షించి, లోక్ అదాలత్‌కు పంపించేందుకు అర్హత ఉన్న కేసులను గుర్తించాలని సూచించారు. సంబంధిత ఫిర్యాదుదారులు, నిందితులు మరియు ఇతర పక్షాలకు లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయ సేవా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ మహేష్, నరసింహారావు, సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

# మహిళాలు అక్షరాస్యతతోనే సమాజ సమగ్ర అభివృద్ధి

### ఉల్లాస్ ద్వారా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి పిలుపు

**కామేపల్లి,ఆగస్టు 20 (జనంసాక్షి):** మహిళలు చదువుకోవడం అంటే కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే కాదని, చదువు ద్వారానే ఆత్మవిశ్వాసం, నిర్ణయాత్మక సామర్థ్యం, హక్కులపై అవగాహన మరియు సమాజంలో పవిత్రమైన గౌరవం పెరుగుతాయని జిల్లా వయోజన విద్య అధికారి సిహెచ్. రాజేంద్రప్రసాద్, కామేపల్లి ఏపీఎం వెంకట రామారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక ఇంట్లో మహిళ అక్షరాస్యురాలైతే ఆ ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుందని వెల్లడించారు. పిల్లల విద్యాభ్యాసం, ఆరోగ్యం, పరిశు భ్రతతో పాటు ఇంటి ఆర్థిక నిర్వహణ వంటి అనేక అంశాలలో సానుకూల మార్పులు వస్తాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను మరింత బలోపేతం చేసేందుకు విద్యా సాధికారత ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు.

**ఉల్లాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలువుతున్న 'ఉల్లాస్' కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులైన మహిళలను ముందుగా గుర్తించాలని సూచించారు. వారికి కేవలం చదవడం, రాయడం, సంఖ్యా పరిజ్ఞానం మాత్రమే కాకుండా ప్రస్తుత సాంకేతిక యుగానికి అవసరమైన ఆర్థిక మరియు డిజిటల్ అక్షరాస్యతను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ విద్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యకు ప్రోత్సాహం:**
15 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ నిరంతరం చదువుకునేందుకు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ విద్య ఉచిత అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. అడ్మిషన్ల వివరాలను పాఠశాల స్థాయి టాస్క్ ద్వారా తెలియజేస్తున్నామని, అర్హులైన మహిళలందరూ ఓపెన్ స్కూల్ ద్వారా తమ విద్యను కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అధికారులు వెల్లడించారు.



**సమన్వయంతో సంపూర్ణ అక్షరాస్యత:**
జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా అధికారులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. "చదువుకున్న మహిళ ? ఆర్థికంగా అవగాహన కలిగిన మహిళ ? సాధికారమైన కుటుంబం" అనే నినాదంతో ముందుకు సాగి ఉల్లాస్ కార్యక్రమాన్ని జిల్లాలో ఘనంగా విజయవంతం చేయాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుభద్ర,పుష్ప కుమారి,సరోజిని, చైతన్య,నాగమణి, శోభ,ఉపేంద్రతో పాటు పలువురు మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# వరదల ముప్పుకు శాశ్వత పరిష్కారం..

## బూర్గంపహాడ్ లో కరకట్టపై ప్రజాభిప్రాయ సేకరణ

**బూర్గంపహాడ్ ఆగస్టు 20 (జనంసాక్షి)**
గోదావరి వరదల ముంపు నుంచి బూర్గంపహాడ్ మండల కేంద్రాన్ని శాశ్వతంగా రక్షించేందుకు ప్రతిపాదించిన కరకట్ట నిర్మాణంపై గురువారం గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయాలను సేకరించారు. కరకట్ట నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక, ప్రయోజనాలు, ఇతర సాంకేతిక అంశాలను అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్థుల నుంచి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించి నమోదు చేశారు.
గోదావరి ఉగ్రరూపం దాల్చిన ప్రతిసారీ బూర్గంపాడ్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో వరదల నుంచి శాశ్వత రక్షణ కల్పించాలని పలువురు ప్రజలు కోరారు. గతంలో సంభవించిన భారీ వరదలతో ఇళ్లు, పంట పొలాలు, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుర్తుచేశారు. ప్రతిసారీ తాత్కాలిక సహాయక చర్యలు చేపట్టడం కంటే కరకట్ట నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అభిప్రాయపడ్డారు.

**- భూ నిర్వాసితులు, కూలీల పరిస్థితిపై ప్రశ్నలు.**
అయితే కరకట్ట నిర్మాణంపై గ్రామసభలో భిన్నాభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. కరకట్ట నిర్మాణం వల్ల భూములు కోల్పోయే నిర్వాసితులకు ప్రభుత్వం ఏ విధంగా నష్టపరిహారం అందిస్తుందో స్పష్టత ఇవ్వాలని పలువురు ప్రశ్నించారు. వ్యవసాయ భూములు కోల్పోతే వాటిపై ఆధారపడి జీవించే వ్యవసాయ కూలీల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయే కుటుంబాలకు తగిన నష్టపరిహారంతో పాటు ప్రత్యేక ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు.

**కిన్నెరసాని వరదలపైనా దృష్టి పెట్టాలి**
కరకట్ట ప్రతిపాదనలో కేవలం గోదావరి వరదలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం సరిపోదని మరికొందరు సూచించారు. 1986లో సంభవించిన భారీ వరదలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఆ సమయంలో గోదావరి ఉధృతి కంటే కిన్నెరసాని ప్రవాహం అధికంగా ఉండి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని గుర్తుచేశారు. భవిష్యత్‌లో కిన్నెరసాని వరదల ప్రభావాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని




సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన ప్రత్యామ్నాయ రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

**- కాగితాలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చాలి**
కరకట్ట నిర్మాణం బూర్గంపహాడ్ రక్షణకు కీలకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తదుపరి చర్యలను వేగవంతం చేయాలని గ్రామస్తులు కోరారు. కరకట్ట నిర్మాణం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సాంకేతిక అంశాలు, భూ నిర్వాసితుల సమస్యలు, కిన్నెరసాని వరదల ప్రభావం వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి కార్యరూపం దాల్చాలని సూచించారు. గోదావరి, కిన్నెరసాని వరదల నుంచి బూర్గంపహాడ్ ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించడంతో పాటు భూములు కోల్పోయే కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు పేర్కొన్నారు.
గ్రామసభలో ప్రజలు లేవనెత్తిన సమస్యలు, సూచనలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కరకట్ట నిర్మాణానికి సంబంధించి చేపట్టనున్న భూ సర్వేకు స్థానికులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఇరిగేషన్ డి ఈ కే శ్రీనివాస, ఏ ఈ వెంకటేష్, ఏ డబ్ల్యు సందీప్, స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సంపత్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## జాహ్నవి చదువుకు 20,000 ఆర్థిక సాయం

### మానవత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు20 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లయన్స్ క్లబ్ అఫ్ కిన్నెర పాల్వంచ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాల్వంచ పట్టణంలోని రాహుల్ గాంధీ నగర్ కు చెందిన జాహ్నవి విషయం తెలుసుకుని గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చేపూరి బ్రహ్మచారి జాహ్నవి పై చదువుల నిమిత్తం ( పోస్ట్ గ్రాడ్యుయేషన్ ) రూ 20,000/- ల చెక్కును ను జాహ్నవి తండ్రి ఈశ్వర్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా పై చదువుల కోసం ఇబ్బంది పడుతుంటే తమ సంస్థకు తెలియజేస్తే ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ డాక్టర్ సుధాకర్ మరియు లయన్ మామిడిశెట్టి రాజామనోహర్ లు పాల్గొన్నారు.

## ఆట పాట సీజన్-4 ఆడిషన్స్ వేదిక మార్పు




**ఖమ్మం, (జనంసాక్షి) :**
మన ఊరు?మన పాట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆట పాట సీజన్?4 ఆడిషన్స్ వేదిక మారింది. భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన ఆడిషన్స్‌ను ప్రస్తుతం టిటిడిసి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జానపద కళాకారుడు మునగాల వెంకటరత్నం తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న ఈ ఆడిషన్స్‌కు సంవత్సరాల నుంచి జానపద కళారంగంలో ఆసక్తి ఉన్న ప్రతిభావంతులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. జానపద గానం, కళలపై ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆగస్టు 21న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆడిషన్స్ నిర్వహించనున్నట్లు మునగాల వెంకటరత్నం తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు నిర్ణీత సమయానికి టిటిడిసి ప్రాంగణానికి చేరుకుని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 98669 28693 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## నీటి నిల్వ కోసం ఫారం పాండ్...

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు20 (జనంసాక్షి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని నాగారంకాలనీ , తొగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు బానోత్ బద్రు పొలంలో 20 x 20 మీటర్ల విస్తీర్ణంలో, 3 మీటర్ల లోతుతో ఫారం పాండ్ నిర్మాణాన్ని గురువారం ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, ఫారం పాండ్‌లో నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు చేపల పెంపకానికి కూడా అనుకూలంగా ఉంటుందని, తద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. రాజారావు , వి బి జి రామ్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ తేజావత్ వినోద్ కుమార్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఫారం పాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంపీడీవో పి. రాజారావు పాల్వంచ మండలం లోని తొగూడెం, జగన్నాధపురం, కారెగట్టు సత్యనారాయణపురం, మందారికలపాడు, లక్ష్మీదేవిపల్లి–జ, ఉలవనూరు, రేగులగూడెం, చంద్రలగూడెం మరియు మల్లారం గ్రామపంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల ఎల్1, హాట్ హౌసెస్ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వివరాలను వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ జన్మదిన వేడుకలు

**టేకులపల్లి,ఆగస్టు 20(జనంసాక్షి):**
మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, సంఘ సేవకులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ జన్మదిన వేడుకలను టేకులపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో బిజెపి జిల్లా కార్యదర్శి బోడ పూనియా నాయక్, జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షులు బానోత్ గంగా, మండల అధ్యక్షులు తేజావత్ శంభు నాయక్, పార్టీ సీనియర్నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం, సీతారాం నాయక్, ధరావత్ ద్రావసింగ్, తపన్ జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం సి పి ఐ యు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వీర పాపయ్య



**జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి) :**
మండల ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అర్వపల్లి గ్రామానికి చెందిన ఈదురు వీర పాపయ్య గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోదగాని రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న లు నియమించారు.

# అధికారుల పనితీరుపై సర్పంచులు ఆగ్రహం

○ అంగన్వాడి కేంద్రాల టీచర్లు సమయపాలన పాటించడం లేదు

○ పంగిడి చెరువు చేపలు సొసైటీ గిరిజనులకే ఇవ్వాలి

**కల్లూరు ఆగస్టు 20(జనం సాక్షి)**
మండలంలో అధికారులు విధులు నిర్వహణ సక్రమంగా లేదని ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు చేస్తున్నారని దీంతో ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం కూడా ఇవ్వటం లేదని సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం పర్యాటక శాఖ జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి అధ్యక్షతన జరిగింది. తొలిసర్వసభ్య సమావేశానికి మండలంలో 23 మంది సర్పంచులు గాను కేవలం 11 మంది మాత్రమే హాజరయ్యారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేటప్పుడు కనీసం గ్రామ సర్పంచికి సమాచారం కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. లింగాల సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఫీజులు అధిక మోతాదులో వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. రెండో శనివారం కూడా పాఠశాల నిర్వహిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని గోకారం సర్పంచ్ శ్రీనివాసరావు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలు క్లస్టర్లు లో అంగన్వాడి కేంద్రాలు నిర్వహణకు సమయపాలన పాటించడం లేదంటూ సొంత భవనాలలోనే కేంద్రాల నిర్వహిస్తున్నారని పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవరపు నాగమణి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పోషక ఆహారాలు అందటం లేదు పాఠశాలలపై పర్యవేక్షణ కొరబడుతుందంటూ ఆమె ఆరోపించారు. కల్లూరు మండలంలో అధికారుల పనితీరు బాగోలేదు నత్తనడకన పనులు నడుస్తున్నాయి అంటూ కల్లూరు మండలం సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఆరోపించారు. కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో ఉన్న పంగిడి చెరువును



గ్రామస్తులకు సర్పంచ్కి తెలియకుండానే ఫిషర్ డిపార్ట్మెంట్ అధికారులు చేపల సొసైటీకి ఇచ్చారంటూ లక్ష్మీపురం సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదికల పంపించాను. పంగిడి చెరువు పై గిరిజనులకు హక్కు ఉంది దాన్ని నిర్వర్యం చేస్తే ఊరుకునేదే లేదు, అంటూసర్పంచ్ అధికారుల దృష్టి తీసుకువచ్చారు. మరికొన్ని శాఖలపై కూడా ప్రశ్నించారు. ఈ విషయాలపై అధికారులు చెప్పిన సమాధానాలకి సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి చంద్రశేఖర్ తాహ సిల్దార్ కే బ్రహ్మేశ్వరరావు, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ మాదాబత్తుల రూప, ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి పలు శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్యపై సి.పి.ఐ.యం మహా ధర్నా

**ఖమ్మం కార్పొరేషన్,ఆగస్టు 20 (జనంసాక్షి)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులతో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సిపిఐఎం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించింది.




ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ లలో ధర్నా ను రాష్ట్ర సిపిఐయం పార్టీ పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం రోజున ధర్నా కార్యక్రమం ఖమ్మం డివిజన్ సిపిఐయం కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాకార్య క్రమంలో సిపిఐయం జిల్లా కార్యదర్శి న్నూ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ" కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్పన లో పూర్తిగా విఫలమైనవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా 2 కోట్ల యువతకు ఉద్యోగాలిస్తామని అదే విధంగా రాష్ట్రంలో రేవంత్ సర్కారు ఏటా 2 లక్షల ఉద్యోగాలిస్తామని ఎల్షన్లకు ముందు హామీగా యూత్ డిక్లరేషన్ ప్రకటించిందని ఇంత వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగకల్పనలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం ఉద్యోగ కల్పన అంటే రోడ్డుపై నాలుగు చక్రాల బండి పై పకోడీలు అమ్మటం కూడా ఉద్యోగ కల్పనలో భాగమే అనటం నిరుద్యోగ యువతపై వారికున్న శ్రద్ధ ఏపాటిదో అని అన్నారు. యూత్ డిక్లరేషన్ ప్రకటించి అధికారంలో వచ్చిన రాష్ట్రంలోని కాంగ్రేస్ ప్రభుత్వం యువత పట్ల మోసపూరిత వాగ్దానంగా కనపడ్తుందన్నారు. గత ప్రభుత్యం నిర్వహించిన రిక్రూట్ మెంట్లు మరియు రాష్ట్రంలో వున్న కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు మొత్తం కలిపిన 60 వేలకు మించ లేదన్నారు. ఎన్నికలకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలు అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఖాళీలు వెంటనే భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన తక్షణమే చేయాలన్నారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం అభివృద్ధిలో భారతదేశం ఎంతో ముందుందని తప్పుడు నివేదికలతో దేశ ప్రజలను మభ్యపెడ్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత వున్న భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల మరియు కర్మాగారాల స్థాపన ద్వారా వారికి పూర్తిస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశ అభివృద్ధికి పాటు పడాలి గాని, మాయ మాటలతో నేటియువతను ఎంతో కాలం ఈ ప్రభుత్వాలు మభ్య పెట్ట లేవని అందుకు ఉదాహరణ జంతర్ - మంతర్ మరియు అనేక రాష్ట్రాల్లో యువత పోరాటాలు చూసైనా ఆలోచనలు మారాలని హితమ చేసారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరావాలని నిరుద్యోగ యువతకు కొత్తగా రిక్రూట్ మెంట్స్ నిర్వహించి ఉద్యోగావకాశాలు కలిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. లేని పక్షంలో సిపిఐయం రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో అన్ని సంఘాలను, కలిసి వచ్చే పార్టీలతో మరియు నిరుద్యోగ యువతను కలుపుకొని పెద్ద ఎత్తున దేశ వ్యాప్త ఆందోళనలు, ధర్నా ప్రదర్శనలకు చేసేందుకు కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు పోన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి,బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం,మాదినేని రమేష్, యర్రా శ్రీనివాస్ రావు,బండి పద్మ, మరియు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, జబ్బార్, రమ్య, ఎస్ కే వి ఏ మీరా,మెరుగు రమణ, భుక్యా శ్రీనివాసురావు, తాళ్లపల్లి కృష్ణ,నండ్రా ప్రసాద్, కొమ్ము శ్రీనివాస్,,శీలం సత్యనారాయణ రెడ్డి, తుడుం ప్రవీణ్, వి.రాజు, జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, నిరుద్యోగ సంఘం నాయకులు భాను, ఇతర విద్యార్థి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ భూమిపై స్పష్టత

○కల్యాణ మండపం నిర్మాణానికే ఎకరం 12 గుంటలు

○ గుత్తా సుఖేందర్ రెడ్డి

○పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం , చెరుపల్లి సీతారాములు

**చిట్యాల, ఆగస్టు 20(జనం సాక్షి):**
చిట్యాల మున్సిపల్ పరిధిలోని టీటీడీ భూమిపై స్పష్టత వచ్చింది. కల్యాణ మండపం నిర్మాణం కోసం ఎకరం 12 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఎకరం 12 గుంటల భూమి కల్యాణ మండపం నిర్మాణానికే కేటాయింపు భువనగిరి రోడ్డు సరిహద్దుగా భూమిని యధాతథంగా గుర్తించాలి తహసీల్దార్, రెవెన్యూ సర్వేయర్, మున్సిపల్ కమిషనర్ సంయుక్తంగా సర్వే నిర్వహించాలి. భూమిని వెంటనే సర్వే చేసి కబ్జాలకు గురికాకుండా అధికారులు తమ అధీనంలోకి తీసుకోవాలి. అనంతరం భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మి సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు ,జిట్ట నాగేష్, ఏనుగు అంజిరెడ్డి, పందిరి శ్రీనివాస్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నంబర్స్ , అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు





# దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

## వైద్యాధికారి లింగమూర్తి

**తుంగతుర్తి ఆగస్టు 20 (జనం సాక్షి)**
ప్రస్తుత సీజన్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి లింగమూర్తి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని కేజీ బివి విద్యాలయంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని విద్యార్థులకు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు,1897 ఆగస్టు 20న భారతదేశంలోని సికింద్రాబాద్‌లో పనిచేస్తున్న సమయంలో సర్ రోనాల్డ్ రాస్ దోమల ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని గుర్తించారు. ఆయన చేసిన ఈ ముఖ్యమైన ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అని అన్నారు. సర్ రోనాల్డ్ రాస్‌కు 1902లో వైద్య రంగంలో నోబెల్ బహుమతి లభించింది అని ఈ సందర్భంగా దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను గుర్తించి నివారించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, నీటి పాత్రలను తరచుగా శుభ్రపరచడం, కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవడం, దోమల నివారణ మందులను వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.“దోమలను అరికడదాం ? వ్యాధులను నివారిద్దాం” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వసంత, పి హెచ్ ఎన్ మాణిక్యమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, చారి ఏఎన్ఎం భారతి, వసంత తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీపై విద్వేష ప్రచారాన్ని ఆపాలి




**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 20 ( జనం సాక్షి )**
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీపై న్యూ డెమోక్రసీ వైకె రొచ్చుగుంట విద్వేష ప్రచారాన్ని ఆపాలని, ఏ విచారణకైనా మేము సిద్ధమని మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, కే రంగయ్య, కే రమడిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయం,రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, ఏఐయుకేఎస్ ఆలిండియా కన్వీనర్ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆత్మహత్య, అర్ధాంతర మరణం మా పార్టీని, విప్లవ, ప్రజాస్వామిక శ్రేణులను, కుటుంబం, బంధుమిత్రులకు తీవ్రంగా కలచివేసిందని వార న్నారు . జరగరానిది జరిగిపోయిందని, ఇది మొత్తం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాస్వామికోద్యమానికి తీవ్ర నష్టమని భావించామని వారన్నారు . దీనిపై మా పార్టీ సమీక్షించుకున్నదనీ . ఇంటా, బయటా, పార్టీలో తను ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించుకోవడంలో, సావధానంగా, సంయమనంగా, సమన్వయంతో, నిర్మాణ పద్ధతులలో వ్యవహరించక, వ్యక్తిగత సున్నితత్వంతో ఆలోచించి, ఆ రోజు ఇంట్లో జరిగిన చిన్న సమస్యకో, చర్చకో ఉద్రేకపడి ఆ నిర్ణయం తీసుకున్నాడన్నారు . ఇది మా పార్టీకి, రాజకీయంగా, నైతికంగా, నిర్మాణపరంగా చాలా నష్టం తెచ్చిందన్నారు . ఏ పార్టీయైనా తప్పనిసరిగా దీనిని సమీక్షించుకుంటుందన్నారు . పార్టీలో తన సమ స్యలను, పార్టీ కమిటీలు చర్చించి, తీసుకున్న నిర్ణయాలన్ని ఏ ఒక్కరో తీసుకున్నవి కావన్నారు . కమిటీలు చర్చించి తీసుకున్నవన్నారు .ఆయన పనికి సంబంధించి, నిర్మాణ బాధ్యతలకు సంబంధించిన విషయాలు పార్టీ కమిటీలు చర్చించి తీసుకున్న నిర్ణయాలేననీ, ఏ ఒక్కరో ఆదేశిస్తే, నిర్ణయిస్తే జరిగినవి కావన్నారు . ఏ పార్టీలో అలా జరగవనీ,జరిగితే అది కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు.తాను చాలా సంవత్సరాలుగా కుటుంబ సమస్యలు, అలానే, తనను ఎన్.డి. సి.సి. నాయకత్వం, మధు తదితరులు ఇల్లెందు ఏరియాలోకి అడుగు పెట్టనివ్వని పరిస్థితులు చంద్రశేఖర్ను చాలా మానసిక సంఘర్షణకు గురి చేశాయన్నారు . 2013 సుంచే ఈ సమస్యలు వుండి, 2015 తరువాత మరింత పెరిగాయన్నారు . దీనితో,తన ప్రధాన బాధ్యత పని మీద కేంద్రీకరించ లేకపోయాడన్నారు . సహజంగానే పార్టీలో దీనిపై కొంత చర్చ వుంటుందన్నారు . తన ఇంట్లో తన కోడలు, కొడుకు ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం, వృత్తిపరంగా, వ్యక్తిగత ప్రవర్తనపరంగా కుమారుడిపై అనేక ఆరోపణలు, ప్రచారాలు రావడం ఆయనను ఎంతో కలచివేసిందన్నారు . ఈ క్రమంలో తన పనికి తగిన విధంగా బాధ్యతలు వచ్చేసరికి తను దీనిని అసంతృప్తిగా తరచూ చాలా మందితో బాధ్యతల విషయమో ఉన్నత స్థాయినుంచి కింది దాకా వున్న కమిటీలలో ఆయన ఎప్పుడూ ఎజెండా పెట్టి చర్చించలేదన్నారు . ఆయనను అగౌరవంగా చూసిందీ ఏమీలేదనీ . తాను ఎదుర్కొన్న పరిస్థితి నుంచి తానే, న్యూనతాభావానికి గురయి మరింత క్రియాశీలతను కోల్పోతూ, కొందరికి చెప్పుకోవడం, అదీ చిన్న చిన్న విషయాలను తప్పుగా ఆపాదించుకుని, వ్యక్తిగతంగా మాట్లాడటం చేశాడన్నారు .తన మరణంపై వున్న చర్చను, తన కుటుంబం తమను తాము సమర్థించుకునే ధోరణితో అవాస్తవాలతో దుష్ప్రచారానికి పూను కుందన్నారు. దీని మీద పార్టీ సంయమనంతో చంద్రశేఖర్ గౌరవాన్ని, వారి మొత్తం కుటుంబ గౌరవాన్ని కాపాడటానికి పరిమిత పరిధులలో జవాబులను ఇచ్చిందన్నారు. అనేక విషయాలలో పార్టీ, కుటుంబ ప్రతిష్టను బజారున పెట్టుకోవద్దని, తప్పుడు ప్రచారాలను కూడా లెక్క చేయకుండా పార్టీ నేటికీ ఓపికగా వున్నదన్నారు. ఇంకా అలా వుండాలనే కోరుకుంటున్న దన్నారు.రెండు సం.ల తరువాత చంద్రశేఖర్ జీవిత సహచరి ప్రచురించిన పుస్తకావిష్కరణ సభ పేరుతో యతీంద్ర కుమార్ వర్గానికి చెందిన సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్లాను ప్రకారం, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీనీ అభాసుపాల్టేయాలనే కుట్రతో, దుర్బుదితో ఆ సభను నిర్వహించారన్నారు . వారి అగ్రనాయకత్వం వేములపల్లి వెంకట్రామయ్య, పి. ప్రసాద్, సాధినేని వెంకటేశ్వర రావు, మధు, ఝాన్సీ, గోవర్ధన్, గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో నాయకత్వ బృదం అంతా దిగి, కొందరు మా వ్యతిరేకులను కూడా కలుపుకుని మా మీద నాటకాల రాయుళ్ళను మించి పోయే విధంగా రెచ్చగొడుతూ మాట్లాడారన్నారు . మా నాయకత్వాన్ని నైతికంగా దెబ్బతీయటానికి పూనుకున్నారన్నారు . పైగా, ఆత్మహత్య నుంచి ఆరంభించి,అది హత్యగా రెండు సం.ల తరువాత చిత్రించి,సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారన్నారు . కొన్ని కల్పనలతో వీడియో ప్రదర్శించి, కన్నీళ్ళతోనాటకాన్ని రక్తి కట్టించి, విప్లవ, ప్రజాస్వామిక శ్రేణులను మభ్యపరచి, మా పార్టీని సైద్ధాంతికంగా, రాజకీయంగా ఎదుర్కోలేక, ఈ విధమైన అభాండాలతో దెబ్బతీయాలని పథకం ప్రకారం వ్యవహరించారువారు ప్రదర్శించిన వీడియో చనిపోయిన రోజు, రైలు పట్టాల మీద వుండి మాట్లాడినట్లుగా చిత్రించారు. రైలు కూతలు అతికించి, కొన్ని మాటలు కత్తిరింపులు చేసి స్క్రిప్ట్ ప్రదర్శించారన్నారు . ఇది మాట్లాడింది చనిపోవడానికి 4, 5 నెలల ముందు మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు వి. ప్రభాకర్ తో మాట్లాడిన విషయం ఇదన్నారు . అది వ్యక్తిగత అసంతృప్తి. అందులో చంద్రశేఖర్ వి. ప్రభాకర్తో మాట్లాడిన విషయాలు కమిటీల పరిధిలో మాట్లాడుకోవలసిన, చర్చించుకోవలసినవిషయాలనీ,అలానే,తన స్థాయి కామ్రేడ్తో మాట్లాడితే సరిపోతుందనీ,కానీ,వేరే పార్టీ నాయకుడైన పి.పి. తో మాట్లాడటం నిర్మాణ విరుద్ధం కాదా? అంత సీరియస్ పరిస్థితి వుంటే పి.పి. పార్టీతోనైనా, ఆ కుటుంబంతోనైనా, చర్చించాలి కదా? అట్లా చర్చించాల్సిన రాజకీయ, సామాన్య, నైతిక బాధ్యత పి.పి. కి లేదానీ ప్రశ్నించారు ? అలా చేయకుండా కొత్త స్క్రిప్ట్ తో కన్నీళ్ళు పెట్టి కొందరిని మభ్యపుచ్చడం ఎందుకన్నారు ? ఏ కమ్యూనిస్టు పార్టీలోనైనా పీఠాదిపతులుంటారా? ఇది వ్యక్తిగత ద్వేషం, అక్కసుతో కూడిన ప్రేలాపనలు తప్ప ఇంకొకటి కాదు కదాని అన్నారు .పదుల సం.లుగా సిద్ధాంత, రాజకీయ, నిర్మాణ రీత్యా ఏకీభావం వుండి, ప్రజాపంథా ఏర్పాటులో కీలకంగా వున్న చంద్రశేఖర్ మరణానికి సంబంధించి సవ్యాపసవ్యతలు, నిజానిజాలు పరిశీలించకుండా హత్య అనే దాకా దాడి చేసే పద్దతి ఏ కమ్యూనిస్టు చేయకూడని కనీస నైతిక విలువలు కూడా పాటించని ధోరణి అని గుర్తు చేస్తున్నామన్నారు .చంద్రశేఖర్ మరణంపై మా పార్టీ స్వతంత్ర ప్రజాస్వామిక శక్తులతోనైనా, లేదా రెండు పార్టీల బృందంతోనైనా విచారణకు సిద్ధమని భావిస్తున్నాము. మా దగ్గర అనేక విషయాలు వున్నాయి. కుటుంబ గౌరవాన్ని, చంద్రశేఖర్ రాజకీయ గౌరవాన్ని, మొత్తంగా కమ్యూనిస్టు ఉద్యమ గౌరవాన్ని, ప్రతిష్టను కాపాడుకోవాలనే దృక్పథంతోనే మేము వున్నామన్నారు . న్యూడెమోక్రసీ అరాచకపు వ్యాఖ్యానాలు, అడ్డగోలు నిందలు అన్నీ, పార్టీల రాజకీయ ఆచరణలో తేలిపోతాయని భావిస్తున్నామన్నారు . వారి ఉమ్మడి కుటుంబంలోని వివాదాలు, ఆస్తుల సమస్యలపై పార్టీ నాయకులు ఎలా డీల్ చేశారో కూడా సాక్ష్యాధారాలతో వున్నాయన్నారు . మేము వివరణ ఇవ్వలేదంటూ పదేపదే రెచ్చగొట్టడం, వారు పూసుకున్న రొంపిని అందరికీ అంటించి, కమ్యూనిస్టు ఉద్యమాలపైనే వ్యతిరేకత వచ్చేలా చేయడం తప్ప మరొకటి కాదన్నారు .బీజేపీ, ఆర్ఎస్ఎస్ఈ ఫాసిజం దేశంలో కనీస ప్రజాస్వామిక హక్కులను హరిస్తున్నదన్నారు . మాట్లాడే వారిని, ప్రశ్నిం చే వారిని లేకుండా చేస్తున్నదన్నారు . రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులనే కాలరాస్తున్నదన్నారు. ఇలాంటి సమయంలో కమ్యూనిస్టులు, ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, మేధావులు, ప్రజలు అందరూ కలసి ఐక్యంగా పనిచేయడం ఎంతో అవసరమైన కర్తవ్యమన్నారు . జంతర్ మంతర్ ఉద్యమం, రైతు ఉద్యమం, కార్మిక ఉద్యమం నేడు ఒక ప్రజాస్వామిక స్ఫూర్తిని కలిగించాయన్నారు . కమ్యూనిస్టు ఉద్యమం రక్షణ స్థితిలో వున్న నేటి కాలంలో, ఇలాంటి శవరాజకీయాలు, కుటిల రాజకీయాలు, విధ్వంసకర, విద్వేష రాజకీయాలు, ఎత్తుగడలూ, పన్నాగాలూ సరైనవి కావన్నారు . కలసి పని చేయాల్సిన వారితో విధ్వంసం చేసే కుట్రలను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మానుకుని, వారి కుటుంబ గౌరవాన్ని బజారున పెట్టి రచ్చకీడ్చే వైఖరిని విడనాడాలని కోరుతున్నామన్నారు .ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వి. ప్రభాకర్, గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ, సి.వై. పుల్లయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, జి, రామయ్య, సి హెచ్ శిరోమణి, టీ ఝాన్సీ, పి శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయండి

- నిరుపేదలకు వైద్య సేవలు సక్రమంగా అందించండి
- డీఎంహెచ్వో రామారావు

**కల్లూరు ఆగస్టు 20(జనంసాక్షి)**
ప్రభుత్వ ఆసుపత్రికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలని డిఎంహెచ్వో రామారావు వైద్య అధికారులను సిబ్బందిని ఆదేశించారు. గురువారం కల్లూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు .రోగులకువైద్య సేవలు ఎలా అందు తున్నాయని, ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని వైద్యుల్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల నమోదు 100శాతం పూర్తి చేయాలన్నారు.పీహెచ్ సి పరిధిలో నీ అన్ని విభాగాలను సందర్శించి, ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవము జరిగే విధముగా మోటివేషన్ చేయాలిని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైడై ,ఫీవర్ సర్వే కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలన్నారు .మందులు నిల్వ ఉండేలాగా చూడాలని మందులు కొలత రానికుండా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించలని ఆదేశించారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాలు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలోపీహెచ్ సి వైద్యాధికారి నవ్యకాంత్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 20 (జనం సాక్షి)**
జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని విగ్రహం వద్ద నుంచి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి కానీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కేవలం జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లోని తహాశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలు, ఆర్థిక ఇబ్బందుల నడుమ అద్దెలు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఆ హామీని గుర్తుచేయడం కోసమే ఈ పాదయాత్ర అని, ఇదీ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను రాజకీయం చేయాలని కొందరు చూస్తుండటంపై మండిపడ్డారు. యూనియన్ లు, రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పాదయాత్రకు పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. జర్నలిస్టులు కూడా యూనియన్ లకు అతీతంగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. ఓవైపు వృత్తి ధర్మం నెరవేరుస్తూనే మరోవైపు ఈ పాదయాత్ర సాగించాల్సి ఉంటుంది కాబట్టి పరిస్థితులను బట్టి విరామం ఇస్తూ ముందుకు




సాగుతుందని స్పష్టం చేశారు.

తొలిరోజు పాదయాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ఈ యాత్రను ప్రారంభించి నేరుగా మండల కేంద్రానికి చేరుకుంటుందని, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, ఆయా ప్రాంతాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. మండల కేంద్రాల్లోని సెంటర్లలో జర్నలిస్టు మిత్రులతో సభలు నిర్వహిస్తామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను సానుకూలంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో దగ్గుబాటి మాధవరావు, చక్రవర్తి, నాగేందర్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురికావడం పట్ల తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని టీపీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాప నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పిల్లలను కేవలం పాఠశాల బాధ్యతగా కాకుండా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం, సమాజం సమిష్టి బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.విద్యార్థుల చేతుల్లోకి మత్తు పదార్థాలు, ప్రమాదకర వస్తువులు చేరకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యా సంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులను జల్సాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు తల్లిదండ్రులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ, మార్గదర్శకత్వం కల్పించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు ప్రభుత్వం తగిన రక్షణ, భద్రతా చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు, బొడ్డు బాలకృష్ణ, ఎస్.కె. జహంగీర్, జీఆర్ వివేకవాణి పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, ప్రిన్సిపాల్ స్వప్న, ఎల్లయ్య, భరత్,గోపి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సీనియర్ నాయకులు టి.రామయ్యకు మాజీ ఎమ్మెల్యే నివాళులు



**చిలుకూరు,ఆగస్టు 20 (జనంసాక్షి):**
చిలుకూరు మండల సీనియర్ నాయకులు టి.రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పట్టణంలోని రామయ్య నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించివారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామయ్య మృతి పార్టీకి, చిలుకూరు మండల ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రాజశేఖర్,ఉప సర్పంచ్ గంద్రా.లింగస్వామి, జిల్లా మాజీ కో ఆప్షన్ షేక్ జానిమియా, మాజీ ఉప సర్పంచ్ శ్రీను,తమ్మన బోయిన వీరబాబు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**చింతకాని , ఆగష్టు 20 (జనంసాక్షి)**



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో ఉపాధ్యాయులు గురువారం నిరసన తెలిపారు. పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆమె హత్యను తీవ్రంగా ఖండించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం దారుణమని పాఠశాల కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్ తెలిపారు. ఆమె హత్యను నిరసిస్తూ శుక్రవారం పాఠశాలలు బంద్ పాటిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బొళ్ళ రేణుక, పార్వతి, జొన్నలగడ్డ శ్రీనివాస్, పందిరి పుల్లారావు, సుజాత, సుజిత, త్రివేణి, చందన పాల్గొన్నారు.



## కోర్టు తీర్పుతో నిజం గెలిచింది: బీఆర్ఎస్

**అశ్వాపురం, ఆగస్టు 20 (జనంసాక్షి):**
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసును కోర్టు కొట్టివేయడంతో అశ్వాపురం మండల బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని, ఆధారాలు లేని ఆరోపణలతో రేగా కాంతారావు ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు ఇకనైనా మానుకోవాలని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూ వాస్తవాలను ప్రజలు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారం పాండ్‌తో భూగర్భ జలాల పెంపు



**అశ్వాపురం, ఆగస్టు 20 (జనంసాక్షి):**
మల్లెలమడుగు గ్రామపంచాయతీ చింతకుంట ఆవాస ప్రాంతంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం సమీపంలో రూ.4 లక్షల జి వి బి రాంజీ నిధులతో చేపట్టనున్న ఫారం పాండ్‌కు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఎంపీడీవో ముత్యాలరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫారం పాండ్‌లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో భూగర్భ జలాలు పెరిగి, పశువులు, వన్యప్రాణులకు నీటి లభ్యత మెరుగుపడు తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కోడి వెంకన్న, కొమరం శ్రీను, పద్దం రాజు, దండి రాములు, ఏపీవో సీతారాములు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, కూలీలు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలతో మహిళ అదృశ్యం..

### ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

**అశ్వాపురం, ఆగస్టు 20 (జనంసాక్షి):**



అశ్వాపురం మండలం మంచికంటినగర్‌కు చెందిన ఊకె సమ్మక్క అనే మహిళ తన ముగ్గురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు అశ్వాపురం పోలీసులు తెలిపారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో ఆగస్టు 19న సాయంత్రం సుమారు 5.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె, పిల్లలతో కలిసి అశ్వాపురం నుంచి కొత్తగూడెం వైపు వెళ్లినట్లు సమాచారం.మహిళ ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా అశ్వాపురం పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం కోసం అశ్వాపురం పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను 8712682093, అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌ను 8712682094 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



## 42వ డివిజన్లో అభివృద్ధి పనుల పరిశీలన

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మంలోని 42వ డివిజన్ నిజాంపేట, మోమినాన్ బజార్లో రూ.95 లక్షల సుడా నిధులతో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను గురువారం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానికులు సహకరించాలని కోరారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో ఈ పనుల పురోగతి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకలపాటి శేషగిరి, మాజీ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల, కాంగ్రెస్ పార్టీ 42వ డివిజన్ అధ్యక్షుడు గౌస్, షాదిఖానా డైరెక్టర్ సమద్, డివిజన్ నాయకులు షౌకత్, పర్వీన్ తదితరులు ఉన్నారు.

## బిగ్‌బాస్‌లో అవమానకర వ్యాఖ్యలు తగవు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



బిగ్‌బాస్ పదో సీజన్‌లో ఉప్పల్ బాలు పట్ల అవమానకరంగా వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారంలోకి వచ్చిన ఘటనను పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీకి చెందిన ఎదురుగట్ల చిట్టిమల్లు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బిందు మాధవి, నవదీప్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎవరినీ వారి రూపం, సామాజిక స్థితి, ఆర్థిక పరిస్థితి ఆధారంగా అవమానించడం సరికాదన్నారు. ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించాలని సూచించారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఉప్పల్ బాలు పట్ల జరిగినట్లు ప్రచారంలో ఉన్న ఘటనపై బిగ్‌బాస్ నిర్వాహకులు స్పందించి, వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోకపోతే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేషధారణలో బిగ్‌బాస్ కార్యక్రమం ముందు నిరసన వ్యక్తం చేస్తానని చిట్టిమల్లు తెలిపారు.

## సర్కార్ బడిలోనే విద్యార్థులు సరస్వతి పుత్రులుగా తయారవుతారు

**నూతనకల్ ఆగస్టు 20 (జనంసాక్షి )**
సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య 101 చేరిన సందర్భంగా దానికి ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ రాములు నాయక్ మాట్లాడారు.ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాల మేలని విద్యార్థుల తల్లిదండ్రులు దీనికి ఉదాహరణ చెప్పుచున్నారు. ప్రవేట్ పాఠశాలల్లో వసతులు అన్నవే కరువు.ఆటలు ఆడిపించడం నిష్ణతులైన ఉపాధ్యాయులు ఉండటం అరుదని అందులోని రూ.వేలలో ఫీజులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వారు అన్నారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు.



# మాడుగులపల్లిలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు

◆ విమర్శించే అర్హత బిజెపికి లేదు ◆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి

**మాడుగులపల్లి ఆగస్టు 20 (జనంసాక్షి ):**
నల్లగొండ జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయో కూడా తెలియని బిజెపి నాయకులకు, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులను విమర్శించే నైతిక అర్హత లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మండిపడ్డారు గురువారం మండల కేంద్రంలో రూ. 14.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు ?ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జిల్లా పదవిని జాక్ పాట్ లో పొందిన నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలపై ఎలాంటి అవగాహన లేకుండా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని, ఆయన నాయకత్వంలో నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు
మండలంలో నూతనంగా రూ. 250 కోట్లకు పైగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు ?ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేలా జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా రూ. 14.70 కోట్లతో సమీకృత ప్రభుత్వ భవనాలు, రూ. 7.38 కోట్లతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) జూనియర్ కళాశాల భవనాలు నిర్మిస్తున్నారు
-రహదారుల నిర్మాణాలు
-రూ. 30 కోట్లతో మాడుగులపల్లి - చెరువుపల్లి - దాచారం - తిప్పలమ్మగూడెం రహదారి.
-రూ. 30 కోట్లతో కోయిలపాడు - ఆగ మోత్కూర్ - మామిడాల రహదారి
-రూ. 65 కోట్లతో మాడుగులపల్లి - మోత్కూరు - చిరుమర్తి - గోగువారిగూడెం రహదారి పనులు శరవేగంగా సాగుతున్నాయి
-రూ. 48 కోట్లతో చిరుమర్తి - పాములపాడు - టేకుమట్ల లాకుల వరకు రహదారి నిర్మాణం
-రూ. 30 కోట్లతో ధర్మాపురం - మాచనపల్లి - తిప్పర్తి రహదారి పనులకు నిధులు మంజూరయ్యాయి.
-గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా కష్టాలను తీర్చడమే లక్ష్యంగా రహదారులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే యత్నం చేస్తున్నారని, ఇలాంటి అసత్య ప్రచారాలను కొనసాగిస్తే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సైదిరెడ్డి, సర్పంచులు అరూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా సిద్ధార్థ రెడ్డి, పుల్లెంల నరసింహ, మండల కాంగ్రెస్ పిఆర్ఓ గౌని నిరంజన్, ఏనుగు జానకిరెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, చల్లా వెంకట్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, కిన్నెర శ్రవణ్, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ఎనిమిదో రోజు కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

**చింతలపాలెం(జనంసాక్షి)**
కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళనకు సీపీఐ సంపూర్ణ మద్దతు
పులిచింతల జెన్‌కోలో ఆన్‌ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఎనిమిదో రోజుకు చేరింది.ఉద్యోగుల దీక్షకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సీపీఐ కార్యవర్గ సభ్యుడు ఉస్తేలా నారాయణరెడ్డి మాట్లాడుతూ 17 ఏళ్లుగా జెన్‌కోలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారిని తొలగించే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు.ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు చెందిన స్థానికులు కూడా ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి రావడం సరికాదన్నా రు.కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సీపీఐ పూర్తి మద్దతుగా నిలుస్తుందని,వారి పోరాటా నికి పార్టీ తరపున అన్ని విధాలా సహకరిస్తామని నారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వం, జెన్‌కో అధికారులు వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యను పరిష్కరించాల ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవి,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ ని కలిసిన సర్పంచ్ సోమిరెడ్డి

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి**
బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఇంచార్జ్ క్యామ మల్లేష్ ని గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి వారిని పరామర్శించిన ఆత్మకూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ వైస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర అమృతా రెడ్డి, అనంతుల నర్సిరెడ్డి, ఎర్ర నరేందర్ రెడ్డి ఎర్ర నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి ఆగస్టు (20)**
మండలం లో ని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన శ్యామల బిక్షపతి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి ఆర్థిక సాయం గా పదివేల రూపాయలు (10,000) మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్,వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, వార్డు మెంబర్ మెట్టు జితేందర్ రెడ్డి, ఎర్ర లింగారెడ్డి, ఎల్ల యాకుబ్ రెడ్డి, ఎర్ర నరేందర్ రెడ్డి, శ్యామల కిష్టయ్య గ్రామ BRS నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ మహాధర్నాను జయప్రదం చెయాలి

## వేముల బిక్షం,సిపిఎం మండల కార్యదర్శి



**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి**
జిల్లా లో ని పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై డిమాండ్ చేస్తూ ఆగస్టు 29,30,31 తేదీల్లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, 29న, భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న ఇందిరా పార్క్ కు చేరుకొని మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 31న జరిగే చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నాను వేలాదిగా రైతులు,ప్రజలుపాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. గురువారం రోజున ఆత్మకూరు మండల పరిధిలో కూరెల్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరిగింది అనంతరం కూరెళ్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్దకరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్దం అవుతున్నప్పటికీ జిల్లాలో ఎంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించ లేదన్నారు.జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండి లక్షలాది మంది చిన్న సన్నకారు మధ్యతరగతి రైతాంగం ఆధారపడి తమ కుటుంబాలను గడుపుతున్నారన్నారు.ఇక్కడి ప్రజలకు గత్యంతరం లేక విషాన్ని వెదజల్లుతున్న మూసీ పై ఆధారపడి అనేక రోగాలకు గురవుతున్నారని ప్రజల గోడును ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితిలో లేరు అరకొరకు నిధులు అత్తెసరు పనులతో కాలయాపన చేస్తూ ప్రచార ఆర్భాటాలు చేసుకుంటున్నారన్నారు జిల్లాలో సాగు తాగునీటికి ఎంతో కీలకమైన బస్వాపూర్ గంగమ్మల్ల, చర్లగూడెం, లాంటి బహుళార్థక సాధక ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్ లోనే ఉంటున్నాయని ఈ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేస్తే జిల్లా ప్రజల సాగు తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని అదేవిధంగా బునాది గాని కాలువ నిధుల విడుదలలో తీవ్రమైన జాప్యం వల్ల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని పాలకులు ఇప్పటికైనా బస్వాపూర్ కాళేశ్వరం కాలువ ద్వారా గోదావరి జలాలను అందిస్తే ఈ ప్రాంతానికి మూసి విషం నుండి విముక్తి లభిస్తుందని పైల్వాన్ పురం పై నుండి వెళ్తున్న కాళేశ్వరం కెనాల్ కు తూము ఏర్పాటు చేయడం ద్వారా బునాది గాని చెరువు నిండడం ద్వారా ఆత్మకూరు,మోత్కూరు, గుండాల,అడ్డ గూడూరు మండలాల వరకు గోదావరి జలాలు అందుతాయన్నారు సర్వేపల్లి రాయిపల్లి తిమ్మాపురం ఆత్మకూరు తుక్కాపురం పల్లెర్ల కూరెల్ల పుల్లయ్య గూడెం రాఘవపురం చెరువు నింపడం మండలాలకు గోదావరి జలాలు అందుతాయన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలంటే సిపిఎం నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో రైతులు ప్రజలు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శితుమ్మలగూడెం యాదయ్య భాషా బోయిన రాములు హనుమంతుల రమేష్ ఉప సర్పంచ మరి పెళ్లి మల్లయ్య పొన్నం రాజమల్లు వనం అంజయ్య నార్కట్పల్లి మల్లయ్య నిమ్మల సత్తయ్య అంబోజు వెంకటయ్య సుధా గాని నరసయ్య కత్తుల యాదయ్య ఐలయ్య అంజయ్య సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గ్రామంలో పలు కుటుంబాలు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా జనం సాక్షి ఆగస్టు 20**
నిడమనూరు మండల పరిధిలోని గురువారం ఎర్రబెల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ పుట్టపాక మల్లమ్మ గారు ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.కుంచం శ్రీశైలం



ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.మసిముక్కు మల్లయ్య, సోమలింగమ్మ గార్లు ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటి సత్యపాల్, మెరుగు రామలింగయ్య, లకుమాల మధు బాబు,అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, లకుమాల లింగయ్య,ముడి చిరంజీవి, ముడి లింగయ్య, బర్పటి దుర్గయ్య ముత్యాలుపుట్టపాక శంకరయ్య కుంచం ముత్యాలు మసిముకు సైదులు, గోడిట్టి మహేష్ పుట్టపాక నాగయ్య కుంచం సాగర్, మెరుగు భాస్కర్ సంద్రాల శ్రీను తదితర గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 20 ( జనంసాక్షి):** అల్లందేవిచెరువు గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అల్లందేవిచెర్వు గ్రామ సంఘం అధ్యక్షుడు జనిగల నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, మండల అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు జనిగల నరసింహ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఇప్పటివరకు సంఘం అనేక కార్యక్రమాలు చేపట్టి పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఇకపై కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, పెంపకందారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, మేకల పెంపకందారుల వయస్సు 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకల పెంపకందారుల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న షెడ్లను పెట్టుబడిదారులు, భూస్వాములకు కాకుండా అర్హత కలిగిన అసలైన గొర్రెలు, మేకల పెంపకందారులకు అందించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి అర్హులైన పెంపకందారులను గుర్తించి షెడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులు, కుంటలు, బంజరు భూములను కొంతమంది అక్రమంగా కబ్జా చేస్తున్నారని, వాటిని అధికారులు గుర్తించి కబ్జాల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఆ భూముల్లో కొంత భాగాన్ని గొర్రెలు, మేకలు మేపుకునేందుకు పెంపకందారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. త్వరలో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో పెంపకందారులు హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు జంగయ్య, మల్లమ్మ, యాదమ్మ, శేఖర్, అంజయ్య, తేజ, చందు, రాజు, విష్ణు, నర్సింహ, సుధీర్, లింగాస్వామి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎంఆర్పీఎస్ నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**చింతపల్లి, ఆగస్టు 20(జనంసాక్షి)**

చింతపల్లి మండల కేంద్రంలో గురువారం ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా నల్ల ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ ఉపాధ్యక్షులుగా బేడా బుడగ జంగం కడమంచి శ్రీను, కొమ్ము సైదులు, కోశాధికారిగా ఎర్ర రాకేష్, ప్రచార కార్యదర్శిగా మాసాని పవన్, కమిటీ కార్యదర్శిగా పోలే లాలయ్యను ఎన్నుకున్నారు. అలాగే పలువురిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, నూతన కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ ను మండలంలో మరింత బలోపేతం చేసి, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ మాదిగ, పెద్దయ్య, నర్సింహ, యాదయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు..

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా జనం సాక్షి ఆగస్టు 20**

అనుముల మండలం, పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిళ్ళకంటి శ్రీను గారి తండ్రి బిళ్ళకంటి పెద్ద మారయ్య అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో ఊర్లగొండ వెంకటయ్య, లకుమాల మధు బాబు,కాట్నం నాగరాజు గౌడ్, గౌరు సాయి, బిళ్ళకంటి రఘు, చింతకాయల సాయి, మామిడి శంకర్, లకుమాల లింగయ్య,బ్రమ్మచారి, సుదీర్ తదితర గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలి

**హుజూర్ నగర్, ఆగస్టు 20 (జనంసాక్షి):**




విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి హరిత పౌండేషన్ వారి కృషి అభినందనీయమని హుజూర్ నగర్ ఎంపీడీవో సుమంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫణి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సుమంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని సృజనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ దిశగా హరిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం అన్నారు. స్థానిక మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో పోటీ తత్వంతో పాటు సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెరుగుతాయని తెలుపుతూ హరిత ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ప్రథమ బహుమతి హుజూర్ నగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థికి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి ఎన్ఎస్పి క్యాంప్ ఉన్నత పాఠశాల విద్యార్థికి 3000 రూపాయలు, తృతీయ బహుమతి లింగగిరి ఉన్నత పాఠశాల విద్యార్థికి 2000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, హుజూర్ నగర్ మండల హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ వడ్లానపు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి..

**నేరేడుచర్ల ఆగస్టు 20 (జనంసాక్షి):**



ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను అన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కాంప్లెక్స్ సమావేశాల సందర్భంగా ఉదయం టీ విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2వ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని,6డిఏలను విడుదల చేయాలని సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ ను, పురుద్ధరించాలని,ప్రతి నెల రిటైర్మెంట్ అయ్యే వారికి ఇచ్చే బకాయిలను 2000 కోట్లు కాకుండా 3,000 కోట్ల వరకు చెల్లించాలి, జివో 25ని సవరించాలని-తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలని, న్యూ ఈ హెచ్ఎస్ ను సక్రమంగా అమలుచేయాలని,ఆగస్టు 27 న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన తెలియజేయాలని, సెప్టెంబర్ 10న ఛలో హైద్రాబాద్ మహాధర్నా కు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,ఆర్ .శ్రీనయ్య, యన్. నరసింహారావు,వెంకటేశ్వరరావు,వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, సైదులు,వెంకటరెడ్డి,సత్యనారాయణ రెడ్డి, వెంకన్న ,అక్కయ్య బాబు,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఛాతీ వ్యాధుల శస్త్రచికిత్సలో మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ

- ◆చిన్న కోతతోనే క్లిష్ట ఛాతీ శస్త్ర చికిత్సలు
- ◆సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి.సి

**సూర్యాపేట(జనంసాక్షి):** ఊపిరితిత్తులు, అన్నవాహిక, ఛాతీ మధ్య భాగం డయాఫ్రమ్, ఛాతీ గోడకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక వైద్య విధానాలను ఉపయోగిస్తున్నట్లు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి.సి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా మినిమల్లీ ఇన్వాసివ్, రోబోట్ సహాయంతో చేసే సర్జరీల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తోందన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, ఛాతీలో కణితులు వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నారు. వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల, పేషేంట్లకు మరింత సురక్షితమైన ఆపరేషన్లను ఆసుపత్రి అందిస్తుందని అన్నారు. దీని ద్వారా కచ్చితమైన చికిత్స లభించడమే కాకుండా, పేషేంట్లు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లగలుగుతున్నారని తెలిపారు. థొరాసిక్ సర్జరీ అంటే గుండెను మినహాయించి, ఛాతీలో వచ్చే ఇతర వ్యాధులకు చేసే ప్రత్యేకమైన ఆపరేషన్ అని, కొన్ని క్లిష్టమైన సమస్యలకు ఛాతీని పూర్తిగా తెరిచి చేసే ఓపెన్ సర్జరీ తప్పనిసరి అయినప్పటికీ, ఇప్పుడు ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. కేవలం ఒక చిన్న రంధ్రం లేదా కోతతో ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. పేషేంట్లకు సర్జరీ కోత ,నొప్పి చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఆసుపత్రిలో ఎక్కువ రోజులు ఉండాల్సిన అవసరం కూడా ఉండదని, పేషేంట్లు చాలా త్వరగా తమ పనులు తాము చేసుకోగలుగుతారని తెలిపారు. డాక్టర్లు కూడా చుట్టుపక్కల ఉండే అవయవాలకు ఎలాంటి హాని కలగకుండా చాలా కచ్చితత్వంతో ఈ ఆపరేషన్ చేయగలుగుతారని అన్నారు. గత పదేళ్లలో ఛాతీ సర్జరీల్లో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. ఈరోజుల్లో చిన్న కోతతో లేదా రోబోట్ సహాయంతో ఆపరేషన్లు చేస్తున్నాం. వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఆధునిక సర్జరీ నైపుణ్యాలు, అన్ని విభాగాల వైద్యులు కలిసి క్యాన్సర్‌కు వైద్యం చేయడం వల్ల పేషేంట్లకు అత్యుత్తమ చికిత్స అందుతుందన్నారు. వారు త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపగలుగుతున్నారని తెలిపారు. ప్రతి పేషేంట్ కు వారి ఆరోగ్య పరిస్థితికి తగ్గట్టుగా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూనే, ప్రేమతో కూడిన వైద్యం అందించడమే తమ లక్ష్యమని వివరించారు.



# చింతలపాలెం మండలంలో రూ.23 కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

## గ్రామ పంచాయతీ, మహిళా శక్తి భవనాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**చింతలపాలెం (జనంసాక్షి):** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అడ్లూరు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో రూ.23 కోట్ల అంచనా వ్యయంతో మేళ్లచెరువు నుంచి చింతిర్యాల వరకు చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రేబల్లె గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి మారుమూల గ్రామ పంచాయతీ, తండాకు నూతన రహదారులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చోట కొత్త గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేస్తున్నామని చెప్పారు. నిర్మించిన పంచాయతీ భవనాలను పరిశుభ్రంగా నిర్వహించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని దుకాణాలు, డెయిరీ యూనిట్లు తదితర వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. మహిళా శక్తి భవనాలను మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య, డీఆర్‌డీవో పీడీ సన్యాసయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, అడ్లూరు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, రేబల్లె గ్రామ సర్పంచ్ మాధవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాలకవీడు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రెండు కిలోమీటర్లు సీసీ రోడ్డు, ఆరు కిలోమీటర్లు డాంబర్ డబుల్ రోడ్డుగా నిర్మించనున్నట్లు తెలిపారు. పనులను ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్లాపురం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇప్పటికే రూ.3.20 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంహెచ్ఓ పెండెం వెంకటరమణ, పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, సర్పంచులు సుజాత, పెరుమాళ్ల సురేష్, తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీఓ లక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ నాగిని, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మాలోత్ మోతిలాల్, బెల్లంకొండ నరసింహారావు, నాగిరెడ్డి, జితేందర్‌రెడ్డి, డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీఏజీఎం నాగమల్లేశ్వరరావు, శశిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు ప్రజలపై ప్రత్యేక అభిమానం ఉంది

మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. పాలకవీడు మండల కేంద్రంలో రూ.1.43 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పాలకవీడు ప్రజలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని, అందుకే మండలానికి అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని. రూ.600 కోట్లతో చేపట్టిన జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తయితే సుమారు 10 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుతో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో పారదర్శకత హుజూర్‌నగర్ నియోజకవర్గానికి రెండు విడతల్లో 5 వేల ఇళ్లు మంజూరయ్యాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రతి బూత్‌కు 15 ఇళ్ల చొప్పున కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇళ్లు అవసరం లేని ప్రాంతాల్లోని కోటాను అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లిస్తామని స్పష్టం చేశారు. ఎనిమిది నెలల్లో రోడ్డు పూర్తి గుడుగుంట్లపాలెం?సింగారం?ఎల్లాపురం స్టేజీ వరకు 8 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.18 కోట్లతో చేపట్టే పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రెండు కిలోమీటర్లు సీసీ రోడ్డు, ఆరు కిలోమీటర్లు డాంబర్ డబుల్ రోడ్డుగా నిర్మించనున్నట్లు తెలిపారు. పనులను ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్లాపురం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇప్పటికే రూ.3.20 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంహెచ్ఓ పెండెం వెంకటరమణ, పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ డీఈ రమేష్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, సర్పంచులు సుజాత, పెరుమాళ్ల సురేష్, తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీఓ లక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ నాగిని, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మాలోత్ మోతిలాల్, బెల్లంకొండ నరసింహారావు, నాగిరెడ్డి, జితేందర్‌రెడ్డి, డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీఏజీఎం నాగమల్లేశ్వరరావు, శశిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ శుక్రవారం వేళ మార్కెట్లలో విపరీతంగా పెరిగిన పూలు, పండ్ల ధరలు

చేమంతులు: కిలో రూ. 600 నుండి రూ. 800 వరకు పలుకుతున్నాయి.

కనకాంబరాలు & మల్లెలు: కొరత కారణంగా కిలో రూ. 1000 దాటి ధర పలుకుతున్నాయి.

బంతి పూలు, గులాబీలు: కిలో రూ. 150 నుండి రూ. 300 వరకు విక్రయిస్తున్నారు.

**పండ్ల ధరలకు రెక్కలు:**

అమ్మవారి నైవేద్యం, తాంబూలాల కోసం వాడే పండ్ల ధరలు కూడా అమాంతం పెరిగాయి. సాధారణ రోజుల్లో డజన్ రూ. 50 ఉండే అరటిపండ్లు ప్రస్తుతం రూ. 80 నుండి రూ. 100కి చేరాయి. యాపిల్స్ (కిలో రూ. 250 – 300), దానిమ్మ (కిలో రూ. 200) ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

?రద్దీతో నిండిన ప్రధాన వీధులు:

మార్కెట్లలో భక్తుల రాకపోకలతో ప్రధాన రహదారులన్నీ కోలాహలంగా మారాయి. కొనుగోలుదారులు ధరలు చూసి భయపడుతున్నప్పటికీ, పవిత్రమైన పండుగ కావడంతో అనివార్యంగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో వ్యాపారులకు భారీ స్థాయిలో వ్యాపారం సాగుతోంది. పండుగ వేళ అధిక ధరలు మార్కెట్లో దోచుకుంటున్నారని ప్రజలు లబోదిబోమంటున్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు పోరాడుతాం

**సూర్యాపేట(జనంసాక్షి):** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు పోరాడుతామని రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బోడ బాలస్వామి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట సమితి కొనసాగిస్తున్న దీక్షలు ఏడవ రోజు గురువారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దీక్షలో పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే విధంగా మొదటగా ప్రకటించారని, ఆ తర్వాత అలైన్మెంట్ మార్చారని, ఈ విషయంపై నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మొదటి అలైన్మెంట్లో నేషనల్ హైవే 65కు సమాంతరంగా మంజూరైన బుల్లెట్ ట్రైన్ ను కొనసాగే విధంగా ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ దీక్షలో సంఘ నాయకులు బయ్య రామచంద్రు, బెల్లి నాగరాజు, కుంచం వెంకన్న, బయ్య సతీష్, కోడి బాబు, ఇరుగు వెంకటేశ్, బయ్య లింగయ్య, బత్తుల గుర్వయ్య బయ్య గంగయ్య, సత్తుపల్లి రాములు, ఇరుగు నాగయ్య, వెంకన్న, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, పుల్లారెడ్డి, కొమురయ్య సత్తయ్య, వాసుదేవరావు, పాల్గొన్నారు. రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావంగా అఖిలపక్ష నాయకులు ధర్మార్జున్, నెమ్మది వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శివకుమార్, డేవిడ్ కుమార్,చలమల్ల నరసింహ, జీడి బిక్షం,వనితక్క, సట్టు నాగయ్య ,బొమ్మిడి లక్ష్మీనారాయణ, పేర్ల నాగయ్య,మట్టిపెల్లి సైదులు, నవిలే ఉపేందర్, పోలేబోయిన కిరణ్,ఎర్ర అఖిల్ కుమార్, ఉపాధి కోసం వచ్చి పట్టణంలో స్థిరపడ్డ పంజాబ్ యువకులు ఈ దీక్షకు సంఘీభావం తెలిపారు.




# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట..!

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం అందుబాటులోకి వచ్చిందన్నారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా శివసాయి నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశామన్నారు. స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, హౌజింగ్ పిడి భుక్యా శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సాయం అందజేసిన యెల్లంల సంజీవరెడ్డి

మోటకొండూరు , ఆగస్టు 20(జనం సాక్షి):–

మండలంలోని చామపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మామిడి మురళి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్లంల సంజీవరెడ్డి చామపూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను కలిశారు. మురళి మృతి పట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అనారోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకొని వారిని ఓదార్చారు. ఈ కష్టకాలంలో మనోధైర్యం కోల్పోవద్దని, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. పార్టీ పక్షాన అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఎల్లంల సంజీవరెడ్డి మురళి కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చామపూర్ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సామాజిక సాధికారత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి

## అడిషనల్ డీఆర్‌డీవో జంగారెడ్డి



**ఆత్మకూరు (ఎం) జనంసాక్షి ఆగస్టు (20)** మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత మరియు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మహిళా సమాఖ్య ప్రతినిధులు ఐక్యంగా ముందుకు సాగాలని అడిషనల్ డీఆర్‌డీవో (ంటలతిబితినీనిజిశ్రీ ఆఖీఆూ) జంగారెడ్డి పిలుపునిచ్చారు.?ఆత్మకూరు మండల కేంద్రంలో ని మండల మహిళ సమాఖ్య కార్యాలయం లో ఘనంగా నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సమావేశానికి గురువారం రోజునఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.సాధించిన ప్రగతికి అభినందనలు తెలియజేశారు.?ఈ సమావేశంలో భాగంగా మండల పరిధిలోని నియోజకవర్గాల నుండి నూతన ఇఐ (ఎగ్జిక్యూటివ్ కమిటీ) సభ్యుల ఎన్నిక నిర్వహించారు. అలాగే ఖాళీగా ఉన్న మండల సమాఖ్య కోశాధికారి (ట్రెజరర్) పదవికి ఎన్నిక జరపగా, తిమ్మాపూర్ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కోస్న పావని మండల సమాఖ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అధికారులు, సమాఖ్య ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ుఎఇ ఏపీఎం రాజు, ఆత్మకూరు (ఎం) మండల సమాఖ్య ఏపీఎం జి. నర్సింహ్మా, మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి, కార్యదర్శి గండు మాధవి, నూతన ఈసీ సభ్యులు, వివిధ గ్రామాల మహిళా సమాఖ్యల అధ్యక్షురాలు , సీసీలు ఏ. హరిబాబు, జే. కొమురయ్య, మండల సమాఖ్య ఆపరేటర్ చంద్రస్వామి, అకౌంటెంట్ మానస మరియు సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో అభివృద్ధి పనులపై

# సహాయ కలెక్టర్ పరిశీలన

**వలిగొండ, ఆగస్టు 20 (జనంసాక్షి)** మండలంలోనివేములకొండ, అర్రూర్ గ్రామాల్లో స్థానిక సంస్థల సహాయ కలెక్టర్ ఏ. భాస్కర్ రావు, ఐఏఎస్ గురువారం విస్తృతంగా పర్యటించి పలు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీహెచ్‌సీల్లో వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరును పరిశీలించారు. పారిశుధ్యం, మొక్కల పెంపకం, ఫారం పాండ్లు, సోక్‌పిట్లు, వర్షపు నీటి సంరక్షణ పనుల పురోగతిని సమీక్షించారు. అర్రూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న ఆహారం, సౌకర్యాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే చేయూత పింఛన్ల దరఖాస్తులపై అధికారులతో సమీక్షించారు. ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి ఒంటరి మహిళల పింఛన్ దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలి

**కోదాడ( జనం సాక్షి);** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ లో నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నందున పెరిగిన నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 530 అడుగుల నీరు ఉన్నందున ప్రభుత్వం వెంటనే నీటిని విడుదకు చర్యలు తీసుకోవాలని చేసి పంటలను కాపాడటంతో పాటు లిఫ్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని రాములు డిమాండ్ చేశారు . జిల్లా వ్యాప్తంగా హుజూర్నగర్, కోదాడ ప్రాంతాల్లో వేలాది ఎకరాలు వరి సాగులో ఉందని వేసిన నాట్లు ఎండిపోతున్నాయని రైతాంగం అంత ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .నాగార్జునసాగర్ ఎడమ కాలువద్వారా చెరువుల కుంటలు నింపటం ద్వారా భూగర్భ జలాలు పెరిగి గ్రామాల్లో మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు .ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రత్యేక గుర్తింపు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

మరింత ప్రచారం కల్పించేందుకు ఈ విధానందోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. చేనేత సహకార సంఘాలు, నేత కార్మికులు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చేనేత రంగ అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఏ . శ్రీనివాస రావు మరియు చేనేత సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎంపీఓ కు సన్మానం



జాజిరెడ్డిగూడెం మండల **ఆగస్టు 20 (జనంసాక్షి)** జాజిరెడ్డిగూడెం మండల ఎంపీ ఓ సందీప్ కుమార్ జిల్లా ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా అవార్డు పొందిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వల్లపు గంగయ్య, సర్పంచులు కర్నాటి వెంకన్న, మేడి వీరస్వామి, బొడ్డు సోమరాజు, నున్న యాదగిరి, కలకోట్ల శైలేందర్, అంకిరెడ్డి వీరాంజనేయులు, బానోతు సైదులు, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కారు పోతుల అంజన్న వర్ధంతి

**జాజిరెడ్డిగూడెం ( జనం సాక్షి);** ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకుడు, గాయకుడు, కారు పోతుల అంజన్న 31వ వర్ధంతిని అర్వపల్లి కూడలి లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు ఈదురు వీర పాపయ్య, సిపిఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, సిపిఎం నాయకులు పడిశాల వీరయ్య, కొప్పోజు యాదగిరి, చెన్నబోయిన వీరయ్య, మద్రిపల్లి సురేష్, దడిపల్లి వెంకట్, రామ్మల్లు, వీరమల్లు, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలి

**కోదాడ( జనం సాక్షి);** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ లో నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నందున పెరిగిన నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 530 అడుగుల నీరు ఉన్నందున ప్రభుత్వం వెంటనే నీటిని విడుదకు చర్యలు తీసుకోవాలని చేసి పంటలను కాపాడటంతో పాటు లిఫ్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని రాములు డిమాండ్ చేశారు .జిల్లా వ్యాప్తంగా హుజూర్నగర్, కోదాడ ప్రాంతాల్లో వేలాది ఎకరాలు వరి సాగులో ఉందని వేసిన నాట్లు ఎండిపోతున్నాయని రైతాంగం అంత ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన నీటిని విడుదల చేసి ఆయకట్టువరకు మీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే జిల్లాలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఏర్పడ్డాయని సాగర్ నాన్ ఆయకట్టు ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు నాగార్జునసాగర్ ఎడమ కాలువద్వారా చెరువుల కుంటలు నింపటం ద్వారా భూగర్భ జలాలు పెరిగి గ్రామాల్లో మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.



# సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి జిల్లా కోశాధికారి దొడ్డి రవి



**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (20)** 1 సెప్టెంబర్ 2004 తర్వాత నియామకం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తు సామాజిక భద్రతకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఆదివారం రోజున హైదరాబాద్ లో నిర్వహించే జన జాగరణ మహాసభకు హాజరై మన ఐక్యతను చాటి సిపిఎస్ అంతం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి జిల్లా కోశాధికారి దొడ్డి రవి అని అన్నారు. భోజన విరామ సమయంలో ఆత్మకూర్ యం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మక్సూడ్ అలీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి,అశోక్ రెడ్డి, లక్ష్మణ్, లింగస్వామి, సంతోష్, స్వామి, విగ్నేష్, శ్రీనివాస్, నరేష్, రాజు, హరీష్,వెంకటేష్, చంద్రిమౌళి, శ్రీధర్ రావు, భాస్కర్, సత్యం, మధుమోహన్, మధుసూదన్ రెడ్డి, సునీత,నర్మదా, రేవతి, యాదమ్మ, విజయలక్ష్మి, గీతారాణి, ఇందిరాప్రియ తదితర ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేయాలి**

**జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయండి: సీపీఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**భువనగిరి, ఆగస్టు 20(జనంసాక్షి ప్రతినిధి)** బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము తక్షణం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేసి పూర్తిచేయాలని, ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటిని విడుదల చేసి వర్షాభావ పరిస్థితులలో ఎండిపోతున్న వరి పోలాలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం సీపీఎం గ్రామ శాఖ సమావేశం కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా నర్సింహ హాజరై మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీడుబడ్డ భూములను సాగులోకి తేవాలన్నా, వ్యవసాయ మీద ఆధారపడ్డ రైతులకు, వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు ఉపాధి కల్పించాలన్న నీళ్లు చాలా అవసరమని తెలిపారు. నీళ్లు అందించడానికి నిర్మాణాలు చేపట్టిన ప్రాజెక్టులకు ఎందుకు నిధులు కేటాయించి పూర్తి చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సంవత్సరాలు గడిచిన చిన్ననీటి కాలువలను కూడా పూర్తి చేయలేని పాలక పార్టీల అసమర్థత కొనసాగుతుందని విమర్శించారు. ప్రజల స్థితిగతులు మార్పులు రావాలన్న, ఆర్థికంగా



బలపడాలన్న, విద్యా, వైద్యపరంగా ముందుకు పోవాలన్నా ఉపాధి కీలకమని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పుడు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల వల్ల అందరికీ ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు లేనందున కనీసం నీటి వసతన్న కల్పిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్య కూడా కొంతమేరకు పరిష్కారమయ్యే అవకాశం ఉందని అందుకు పాలకులు చిత్తశుద్ధితో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులను, కాలువలను పూర్తి చేయడానికి తక్షణం నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. పెండింగులో ఉన్న ప్రాజెక్టులకు, కాలువలకు నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదులోని ఇంద్రపార్క్ ధర్నా చౌకు వరకు పాదయాత్ర మరియు 31న నిర్వహిస్తున్న మహాధర్నాలో ప్రజలు, రైతులు వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారపు మల్లయ్య, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.



## బాలికల సంరక్షణ, సంక్షేమంపై దృష్టి సారించాలి..

కోదాడ( జనం సాక్షి):
కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ, సంక్షేమం, విద్య అనే అంశంపై చైతన్య సదస్సు గురువారం నిర్వహించారు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అబ్బాయిలు ఈవ్ టీజింగ్ పాల్పడితే జైలు పాలు అవుతారని, సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న ఆలోచన విధానాలను నేటి యువత మార్చాలని అన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న సూర్యాపేట జిల్లా చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కో-ఆర్డినేటర్ చైతన్య విద్యార్థినులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.యువత ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ ,వాట్సప్ లను మంచి కోసం మాత్రమే ఉపయోగించాలని, అనవసర పోస్టింగులు పెట్టిజైలు పాలు కావద్దని ఆమె హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలను వేధించినట్లయితే ఎంతటి వారైనప్పటికీ వారిపై ఫోక్సో కేసు నమోదవుతుందని అన్నారు. విద్యార్థులు అమ్మాయిల పట్ల గౌరవం, అభిమానం, స్నేహాలను ప్రదర్శించాలని అలా కాకుండా వక్ర బుద్ధితో ఆలోచన చేసి అమ్మాయిలను వేధించినట్లయితే జీవితాలు జైలు పాలు అవుతాయని హెచ్చరించారు. సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్షను తొలగించే దిశలో యువత పనించాలని, బాలికలను రక్షించుకోవాలని, వారిపై జరిగే లైంగిక దాడులను ముక్తకంఠంతో అందరూ ఖండించాలని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, మంచి నడవడికతో, అందరి పట్ల ప్రవర్తించాలని అలాంటప్పుడే విద్యతో పాటు సంస్కారం అలవాటు అవుతుందని, జీవితంలో స్థిరపడతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, లెక్చరర్ రణబోతు పిచ్చి రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీ కాల్వలో సిమెంటు ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా

**కనగల్లు, ఆగస్టు 20 (జనం సాక్షి)**
కురంపల్లి గ్రామ సమీపంలోని జీయడవెల్లి చెరువులోకి వెళ్లే ప్రధాన గేట్ల వద్ద ఏ ఎం ఆర్ పి (ఎస్ఎల్బీసీ) కాల్వ సిమెంట్ లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ట్యాంకర్లు సిమెంట్ కాంక్రీట్ ను మిక్స్ చేసుకొని పనులు జరిగే ప్రదేశానికి వస్తున్న క్రమంలో మట్టి రోడ్డు కుంగి ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా గుత్తేదార్ ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పని ప్రదేశంలో ఉన్న కూలీలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అక్కడున్న వారంతా ఊపిరి తీసుకున్నారు.

## అర్వపల్లి లో వెంకటస్వామిని సన్మానిస్తున్న మత్స్య కార్మికులు

జాజిరెడ్డిగూడెం మండల **ఆగస్టు 20 (జనం సాక్షి)**
మత్స్య కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు మూసీ మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం చైర్మన్ అలువాల వెంకటస్వామి చెప్పారు. అర్వపల్లిలో గురువారం వెంకటస్వామిని పర్సాయపల్లి మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ అంకిరెడ్డి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అరిగే నర్సయ్య, డైరెక్టర్లు అంకిరెడ్డి నరసయ్య, అంకిరెడ్డి వెంకన్న, శ్రీనివాస్, భద్రయ్య, శివ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.





## అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 38వ వార్డు సత్రం బజార్లో మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. వర్షాకాలంలో మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారంగా సీసీ డ్రైన్ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు గండూరి రమేష్, నాగుల వాసు,నాయకులు బండారు వెంకన్న, ఫరూక్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలా?

**రాజకీయ పార్టీల తీరుపై ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఆగ్రహం..**

**మునుగోడు, (జనం సాక్షి)**



ఆగస్టు 20: ప్రజా సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటున్న సభ్యులపై రాజకీయ పార్టీల పేరుతో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అప్రజాస్వామికమని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ అన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై రాజకీయ కారణాలతో చర్యలు తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, పేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. అలాంటి కార్యక్రమాల్లో పాల్గొన్న సభ్యులపై రాజకీయ కారణాలతో చర్యలు తీసుకోవడం విచారకరమని పేర్కొన్నారు.సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో సేవ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఫౌండేషన్ కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారని స్పష్టం చేశారు. ఫౌండేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదని, ఏ పార్టీకి వ్యతిరేకం కూడా కాదని తెలిపారు.రాజకీయ వేధింపులు, పార్టీ నిర్ణయాలు, ఒత్తిళ్లు ఎదురైనా సమాజ శ్రేయస్సు కోసం ఫౌండేషన్తో కలిసి పనిచేసే సభ్యులకు అండగా ఉంటామని భాస్కర్ అన్నారు. యువతను అణచివేయాలని చూస్తే సహించేది లేదని, యువతలో సేవా స్ఫూర్తిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో యువత ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన సమాధానం చెబుతుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని భాస్కర్ తెలిపారు.

## పెంచికల్ దిన్న గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**నేరేడుచర్ల ఆగస్టు 20(జనంసాక్షి):**
మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలో గురువారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గ్రామదేవత ముత్యాలమ్మకు, మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఉదయాన్నే నైవేద్యాలు సిద్ధం చేసుకున్న మహిళలు బోనాలను అందంగా అలంకరించి నెత్తిన ఎత్తుకుని మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ సందడి నెలకొంది.సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో గ్రామ మహిళలు,యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- సొంత నిధులతో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- మోటకొండూరులో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు
- నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం, భారీ ర్యాలీ







మోటకొండూరు, ఆగష్టు 20(జనం సాక్షి):– భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గురువారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీపై ఉన్న అపారమైన గౌరవంతో, తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన ఆయన నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే అయిలయ్య ఈ సందర్భంగా అధికారికంగా ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అభివృద్ధి పనుల ప్రారంభం.. భారీ ర్యాలీ..**

ఈ కార్యక్రమానికి ముందు మోటకొండూరులో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి అక్కడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, నూతన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 'రాజీవ్ గాంధీ అమర్ రహే' అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో హోరెత్తింది.

**నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ**

అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. దేశాన్ని సాంకేతికంగా, ఆధునికంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చారిత్రాత్మకమైనదని కొనియాడారు. రాజకీయాల్లో, పాలనలో యువతకు ప్రాధాన్యత కల్పించడం, ఐటీ రంగానికి బీజం వేయడం, గ్రామీణ అభివృద్ధి లాంటి ఎన్నో కీలక నిర్ణయాలతో ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన పునాదులు వేశారని గుర్తు చేశారు. ఆయన ఆలోచనలు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలన్న తపన నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులు, పేదలు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే నిరంతరం శ్రమిస్తుందని అయిలయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం, మహిళా సాధికారత తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. రాజీవ్ గాంధీ కలలుగన్న ఆధునిక భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గరిడేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.



ఆత్మకూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.



మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా చండూరు పట్టణం బస్టాండ్ ఏరియాలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



వలిగొండమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రామన్నపేట మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్ వలిగొండ రామన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ బల్మూరి వెంకట్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా కైలాస్ నేతతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



జాజిరెడ్డిగూడెం మండలంలోని కొమ్మాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటి గొర్ల శ్రీనివాస్, బాసపోలు శ్రీనివాస్, కే. అవిలేను, డాక్టర్ బాసాని లక్ష్మయ్య, శ్రీను, గుట్టయ్య, రాంబాబు, వీరయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలోని రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సద్భావన దినోత్సవాన్ని పోచంపల్లిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకొని గురువారం టేకులపల్లి మండలం కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.



భారతదేశానికి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఆయన స్ఫూర్తితో యువత అభివృద్ధి వైపుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేగటి రవి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మెయిన్ రోడ్డు పై మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిలో భాగంగా, చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు.



దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (మార్కెట్ ఆఫీస్)లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొండమల్లేపల్లి, జనంసాక్షి



భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను బుర్గంపహాడ్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూల మాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళర్పించి మిఠాయిలను పంచారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు .



చిట్యాల మండలం వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.



మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీ ఆవరణలో భారతరత్న,మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆళ్లపల్లి జనంసాక్షి

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

అశ్వాపురం, ఆగస్టు 20 (జనంసాక్షి):
మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 88వ జయంతిని పురస్కరించుకుని అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ అధ్యక్షతన ఓరుగంటి వీరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్యతో పాటు పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆధునిక భారత నిర్మాత, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

చింతకాని , జనంసాక్షి



మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు మాట్లాడుతూఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో అతి చిన్న వయసులో 6వ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారన్నారు.

చిలుకూరు, జనంసాక్షి:



## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు- 20 ( జనంసాక్షి )**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు



చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ×, ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత తేదీ, సమయంలో హాజరయ్యేలా బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేసి, ఓటర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలీస్ కేసులు, మ్యాపింగ్ కాని కేసులకు సంబంధించి బీఎల్ఓల ద్వారా నోటీసు ప్రతిని తప్పనిసరిగా అందజేయాలని చెప్పారు. నోటీసు అందుకున్న ఓటరు నుంచి స్వీకరణ ధ్రువీకరణ తీసుకుని, సంబంధిత రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.

నోటీసుల జారీ, ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు.

ఎస్ఐఆర్?2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి, వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.